


శాసనసభలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారనే ఆలోచన కూడా వైసీపీకి లేదు. సభకు రాలేని వారు పోటీ చేయడం మానేయాలా? కూటమి ప్రభుత్వం ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. అసత్య ఆరోపణలతో తమ వైఫల్యాలను దాచే ప్రయత్నమే వైసీపీ చేస్తున్నది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


శుక్రవారం 13.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 297 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


## కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు



- త్వరలో వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం చేపడతాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో అక్రమాలకు సంబంధించి ఆధారాలు పంపితే తప్పనసరిగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో కళాశాలల అనుమతుల్లో అవకతవకలపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గతంలో ఈ విషయమై ఎమ్మెల్యే రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు పొందిన కళాశాలల వివరాలు పంపితే చర్యలు తీసుకుంటాం.


మిగతా 2లో...

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం

- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

2 లో

# యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం



- ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది
- విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం
- ఐదు కంపెనీల ద్వారా 65వేల మందికి ఉద్యోగాల కల్పన
- భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు
- విమర్శించాలనుకుంటే కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు
- ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి
- అప్పుడు ఏ చర్యకైనా సిద్ధం
- పరిశ్రమలకు 99 పైసలకే భూ కేటాయింపులపై ప్రశ్నోత్తరాల సమయంలో మండలిలో వాడీవేడి చర్చ
- వైసీపీ సభ్యుల ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇచ్చిన మంత్రి లోకేష్
- మండలి నుంచి వైసీపీ సభ్యుల వాకౌట్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం. ఐదు కంపెనీల ద్వారా 65వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు. విమర్శించాలనుకుంటే కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు. ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి. అప్పుడు ఏ చర్యకైనా సిద్ధమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పరిశ్రమలకు 99 పైసలకే భూ కేటాయింపులపై ప్రశ్నోత్తరాల సమయంలో మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. వైసీపీ సభ్యుల ఆరోపణలకు మంత్రి ధీటుగా సమాధానం ఇచ్చారు. గత 20 నెలల కాలంలో పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ఇతర సంస్థలకు 99 పైసలకు కేటాయించిన భూముల వివరాలు, కుదుర్చుకున్న ఎంవోయూలు, పరిశ్రమల వారీగా భూముల కేటాయింపులు, ధరల వివరాలపై శాసనమండలిలో వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, డా.పండుల రవీంద్రబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5 కంపెనీలకు 99 పైసలకు భూమి కేటాయించాం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు 99 పైసలకే మొత్తం భూములు కేటాయించాం. ఏయే కంపెనీ ఎన్ని ఉద్యోగాలు కల్పించనుందో కూడా ప్రభుత్వ సమాధానంలో పొందుపర్చాం. కాగ్నిజెంట్ కు భూమి కేటాయించినప్పుడు 8వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కానీ భూమిపూజ సమయంలో 25వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఎనర్జీ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఐఎన్ఐ, ఐటీ అండ్ కామర్స్, ఏపీసీఆర్డీయే, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్, టెక్స్ టైల్, ఎడ్యుకేషన్, హెల్త్ పాలసీల కింద ఆయా సంస్థలకు భూములు కేటాయించడం జరిగింది. ఐదు కంపెనీలకు మాత్రమే 99 పైసలకు భూములు కేటాయించాం.

**పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వాడీవేడి చర్చ :** విశాఖలో కోట్లాది రూపాయల విలువైన భూములను 99 పైసలకే ప్రైవేటు సంస్థలకు,

## త్వరలో మెస్ ఛార్జీలు పెంపు




- అసెంబ్లీలో మంత్రి సవిత ప్రకటన
- బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, ఆహార భద్రత అందించడమే లక్ష్యం
- కొత్తగా 10 గురుకులాల ఏర్పాటు
- గత ప్రభుత్వంలో బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో మరమ్మతులు సైతం పట్టించుకోలేదు
- అధికారంలోకి రాగానే గత ప్రభుత్వపు డైట్ బకాయిలను రూ.110 కోట్లు చెల్లించాం : మంత్రి సవిత

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** బీసీ ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ హాస్టళ్లు. గురుకులాల్లో ఉండే విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మెనూ అందించేలా మెస్ ఛార్జీల పెంచే ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇదే విషయమై నోడల్ శాఖ అయిన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే ఛార్జీల పెంపు విషయమై ప్రకటన చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించనున్నామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రెండో రోజైన గురువారం ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ మెస్ ఛార్జీల పెంపుపై శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మిఅడిగిన ప్రశ్నకు మంత్రి సవిత పైవిధంగా స్పందించారు. రాష్ట్రంలో బీసీ ప్రీ మెట్రిక్ హాస్టళ్లు, గురుకులాల్లో

మిగతా 2లో...

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులపై సీఎం సమీక్ష

- ప్రతిపాదిత ప్రాజెక్టులను ఏర్పాటు చేసే అంశంపై దిశానిర్దేశం
- కేంద్ర ప్రాయోజిత పథకాల్లో అదనపు నిధులు తీసుకురావాలని సూచన
- ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ఏపీలో కేటాయించిన రేర్ ఎర్త్ కారిడార్ సహా వివిధ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులతో పాటు దేశవ్యాప్తంగా ప్రకటించిన వాటిని ఏపీలో ఏర్పాటు చేసుకునే అంశంపై ప్రతిపాదనల్ని సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ కార్యక్రమాలను అనుసంధానం చేసుకుంటూ అదనపు నిధులు సాధించాలని ముఖ్యమంత్రి సూచించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి చేసిన కేటాయింపులపై

మిగతా 2లో...

## తిరుపతిలో జాతీయ ఆయుర్వేద వైద్య సంస్థ



- కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన ప్రభుత్వం
- అమరావతి పరిధిలో 2 జాతీయ సంస్థల ఏర్పాటుకు స్థలాల ఖరారు!
- రాష్ట్రంలో 2 కొత్త ఆయుర్వేద, ఒక యూనాని వైద్య కళాశాల ఏర్పాటుకు చర్యలు!
- 6 కొత్త ఆయుష్ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్స్ కూడా ఏర్పాటు..
- టెండర్లు పిలిచేందుకు చర్యలు
- 498 పోస్టుల భర్తీకి శ్రీకారం
- రాష్ట్రంలో ఆయుష్ సేవల బలోపేతానికి అధిక ప్రాధాన్యం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

వివరాలు 3

## ఆంధ్రప్రదేశ్‌ను అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



- ఢిల్లీ పర్యటనలో కీలక భేటీలు చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన జాతీయ యువజన వ్యవహారాలు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ వినీల్ కృష్ణతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాయచోటి నియోజకవర్గంలో

మిగతా 3లో...

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డిలకు అధికారిక గౌరవం



- రేనాటి సూర్యచంద్రులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డిల సేవలు చిరస్మరణీయం: మంత్రి కందుల దుర్గేష్
- వారి జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ అధికారిక క్యాలెండర్లో పొందుపరిచి గౌరవిస్తామని హామీ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి 49వ సెషన్ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మరియు ఇతరులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ సమాధానమిచ్చారు. రేనాటి గడ్డపై జన్మించిన వీరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దాతృత్వ శిఖరం బుడ్డా వెంగళరెడ్డిల సేవలను ప్రభుత్వం సముచిత రీతిలో గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 3లో...



## వైసీపీ తీరు ప్రజాస్వామ్యానికే అవమానం

- శాసనసభకు రాకుండా మండలికి హాజరా?
- వైసీపీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మండిపాటు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో శాసనమండలిని రద్దు చేయాలంటూ ఒంటి కాలిపై లేచిన అదే పార్టీ, నేడు మాత్రం శాసనమండలికి హాజరవుతూ శాసనసభకు దూరంగా ఉండడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తీవ్ర వ్యంగ్యంతో మండిపడ్డారు. శాసనసభకు హాజరు కాలేకపోతే ఇకపై అసెంబ్లీకి పోటీ చేయడం కూడా మానేస్తారా అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

మండలికి ఒక విధానం, శాసనసభకు మరో విధానమా? అని ప్రశ్నించిన మాధవ్, శాసనసభలో గవర్నర్ ప్రసంగం జరుగుతున్న సమయంలో వైసీపీ నేతలు చిల్లర చేష్టలకు పాల్పడుతూ సభా గౌరవాన్ని దిగజారుస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రజల మద్దతుకు అవమానమని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తోందని, ఏ అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉందని మాధవ్ స్పష్టం చేశారు. సహేతుకమైన విమర్శలు, నిర్మాణాత్మక సూచనలు చేస్తే ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి వెనుకాడదన్నారు.

మిగతా 2లో...

## 114 రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్):** ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలకమైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన డీల్ ఇది. ఈ డీల్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఫెన్స్ కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత నావికా దళం కోసం 6 పీ8ఐ (పీ8ఐ) విమానాలను కొనుగోలు చేసే డీల్‌ను కూడా ఆమోదించినట్టు తెలిపాయి. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు డీల్‌తో భారత వాయుసేన పోరాట సామర్థ్యం మరింత పెరుగుతుంది.

మిగతా 2లో...

## పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం లక్ష్యం




- పి 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు
- అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి
- కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

మిగతా 2లో...

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులపై సీఎం సమీక్ష



(మొదటి పేజీ తరువాయి)
వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రాబట్టుకునేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గత పాలకులు కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు ఖర్చు పెట్టకుండా పథకాలను నిర్వీర్యం చేశారని.. యుటిలిటీ సర్టిఫికెట్ల విషయంలో సమస్యలు తలెత్తాయన్నారు. ప్రభుత్వ శాఖలు అన్నీ వివిధ పథకాలకు కేటాయించిన నిధుల్ని ఖర్చు చేయగలిగితే అదనపు నిధుల్ని కూడా డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వచ్చే బడ్జెట్‌లోగా గరిష్ట కేటాయింపులు చేసుకునేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన చాలెంజ్ విధానంలోనూ మరికొన్ని నిధులు సాధించుకునేలా కార్యాచరణ చేసుకోవాలన్నారు. కేంద్రం ప్రకటించిన రేర్ ఎర్త్ కారిడార్ ను శ్రీకాకుళం- విజయనగరం-విశాఖ జిల్లాల్లో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటితో పాటు ఇతర విలువైన ఖనిజాలకు సంబంధించి వ్యాల్యూ చైన్ పరిశ్రమల్ని ఏర్పాటు చేసే ఆలోచన చేయాలన్నారు. ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులోనూ తీరప్రాంతంలో ఉన్న మూలపేట నుంచి దిగువన కృష్ణపట్నం వరకూ ప్రతిపాదన చేయాలన్నారు. కంటైనర్ మాన్యుఫాక్చరింగ్, ఎక్విప్మెంట్ మాన్యుఫాక్చరింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన ఏర్పాటు చేసుకునేలా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మెగాటెక్స్ టైల్ పార్కును పలనాడు ప్రాంతంలోనూ, స్పోర్ట్ మాన్యుఫాక్చరింగ్ హబ్ తిరుపతిలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఇండియా సెమికండక్టర్ మిషన్ 2.0 లో భాగంగా సెమీ కండక్టర్ డిజైన్ తదితర ప్రాజెక్టులను అమరావతిలో ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. వీటితో పాటు రాజధాని ప్రాంతంలోని హెల్త్ సిటీలో బయోడిజైన్, మెడ్ టెక్ పార్క్, బయో ఫార్మా శక్తి మిషన్ లాంటి ఎకోసిస్టం వస్తుందన్నారు. మెడికల్ టూరిజం- హీల్ ఇన్ ఏపీ అన్న విధానంలో అమరావతిలో ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. హిందుపురంలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ తయారీని ప్రతిపాదించాలన్నారు. తిరుపతిని టూరిజం డెస్టినేషన్ కింద అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కేంద్రం మంజూరు చేసిన 1000 ఎలక్ట్రిక్ బస్సులను సద్వినియోగం చేసుకుని మరిన్ని ఇ-బస్సులను సాధించేలా ప్రణాళిక చేయాలన్నారు. కొబ్బరి, కోకో, కాజు, కాఫీ పంటలకు ఎక్కువ నిధులను సాధించుకునే అవకాశం ఉందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులను కూడా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు ఆస్కారం ఉందన్నారు.

# వైసీపీ తీరు ప్రజాస్వామ్యానికే అవమానం



(మొదటి పేజీ తరువాయి)
అయితే సభకు రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. శాసనసభలో అర్థవంతమైన చర్చ జరగాలంటే అన్ని పక్షాలు బాధ్యతగా వ్యవహరించాలని మాధవ్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు, పరిష్కారాల కోసం ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదేనని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యేలు ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల తరఫున నిలబడి పోరాడడమే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చెప్పారు.

# 114 రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈనెల ద్వితీయార్థంలో భారత్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగానే డిఫెన్స్ డీల్‌పై సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. డీల్ ప్రకారం 18 రఫేల్ జట్లను 'ఫ్లై-అవే కండిషన్'లో నేరుగా తీసుకువస్తారు. తక్కిన 96 విమానాలు ఇండియాలో అసెంబుల్ చేస్తారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబెల్ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, భారత్‌లోని ప్రైవేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటారు. భారత వాయుసేన వద్ద ప్రస్తుతం 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.

# పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)
గురువారం నాడు అమరావతిలోని తాడేపల్లి ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో సివిల్స్ ఉచిత ఆన్లైన్ శిక్షణను మంత్రి ప్రారంభించారు. ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో సివిల్స్ కి ప్రిపేర్ అయ్యే ఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా ఫిజిక్స్ వాలా ఆన్లైన్ కోచింగ్ తో పాటు ట్యాబులు, మెటీరియల్స్ పంపిణీ చేయనున్నారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని నిర్వీర్యం చేసింది. నేడు స్టడీ సర్కిల్ ద్వారా విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాలుగా సివిల్స్ కి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నాం. రెసిడెన్షియల్ సివిల్స్ శిక్షణకు అర్హత సాధించలేని అభ్యర్థులకు ఉచితంగా ఆన్ లైన్ శిక్షణ ఇస్తున్నాం. పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. మీకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి. కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం. పేద పిల్లల సంక్షేమం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. డా. బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం. గత ఏడాది ఐఐటీ నీట్ లో సీట్లు సాధించిన 57 మంది విద్యార్దులకు ఒక్కొక్కిరికి రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించాం. ఈ ఏడాది ఐఐటీ, నీట్ లో మరింత ఎక్కువ మంది సీట్లు సాధిస్తారు. ఎక్సలెన్సీ సెంటర్లు కూడా మరిన్ని పెంచుతాం. పి 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)
రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఎలా కేటాయిస్తారంటూ వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ సభ్యులు మాధవరావు, వరుదు కల్యాణి ప్రశ్నించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ ధీటుగా సమాధానం ఇచ్చారు. మంత్రి స్పందిస్తూ.. హైదరాబాద్ లో రహేజా మైండ్ స్పేస్ కు ఆనాడు 97 ఎకరాలను చంద్రబాబు కేటాయించారు. వారు 21 బిల్డింగ్ ల ద్వారా 10వేల మిలియన్ స్క్వేర్ ఫీట్ నిర్మాణం చేశారు. నేడు ఒక్క మైండ్ స్పేస్ లోనే ఐటీ రంగంలో లక్ష మంది పనిచేస్తున్నారు. అనేక ప్రముఖ కంపెనీలు అక్కడ కొలువుదీరాయి. రహేజా, ఏఎన్ఎస్ఆర్ సంస్థలు జీసీసీలకు అవసరమైన భవనాలు నిర్మించి అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. వారు ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తారు. వారికి పారదర్శకంగా భూములు కేటాయించాం. బెంగళూరులో ఏఎన్ఎస్ఆర్ సంస్థ నిర్మించిన జీసీసీ సెంటర్ ను నేను స్వయంగా చూశా. ఈ ఒక్క కంపెనీ 150 జీసీసీలను నిర్మించడం జరిగింది. సుమారు లక్షా 40వేల మంది ఆయా జీసీసీల్లో పనిచేస్తున్నారు. భూముల కేటాయింపు విషయంలో ప్రతి కంపెనీని అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, మంత్రుల సంఘం క్షుణ్ణంగా సమీక్షించడం జరుగుతుంది. అనంతరం కేబినెట్ ఆమోదంతో భూములను కేటాయించడం జరుగుతుందన్నారు.

**క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే 99 పైసలకు భూముల కేటాయింపు :** గతంలో 99 పైసలకే వేరే కంపెనీకి భూమి ఇచ్చారని ఆరోపించారు. నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ చేస్తే పారిపోయారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే 99 పైసలకు భూములు ఇస్తున్నాం తప్పే ఆయారాం గయారాం కంపెనీలకు ఇచ్చేందుకు మేం సిద్ధంగా లేం. అంతకుముందు వైసీపీ సభ్యుల తీరును మంత్రి అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. పరిశ్రమలకు భూముల కేటాయింపులపై చర్చకు సిద్ధమని, ప్రశ్నోత్తరాలు గంటలోనే ముగించాలని నిర్ణయం తీసుకున్నందున బీఏసీలో చర్చించి ఈ అంశంపై లఘు చర్చ చేపట్టాలని చెప్పారు. ప్రశ్నకు సంబంధం లేనివి అడగడం వల్ల సమయం వృథా అవుతోందన్నారు.

**భూముల కేటాయింపు విషయంలో వైసీపీ పిల్ పై కోర్టు మొట్టికాయలు వేసింది :** మంత్రి లోకేష్ సమాధానం సమాధానం పట్ల వైసీపీ సభ్యులు అభ్యంతరం లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. టీసీఎస్, కాగ్నిజెంట్, మదర్సన్, రహేజా, ఏఎన్ఎస్ఆర్ సంస్థలకు భూములు ఇవ్వకూడదా అంటూ ప్రశ్నించారు. భూముల కేటాయింపుపై వైసీపీనే కోర్టులో పిల్ వేయించారని, కోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు. విశాఖలో రహేజా రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలకే 27.1 ఎకరాలను ఎలా కేటాయిస్తారని వైసీపీ సభ్యులు మాధవరావు, వరుదు కల్యాణి ప్రశ్నించారు. అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ సభ్యుల ఆరోపణలను మంత్రి లోకేష్ ధీటుగా తిప్పికొట్టారు. తాము 5 కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించామని, ఆరో కంపెనీ పేరు ప్రస్తావించినందున ఆధారాలు బయట పెట్టాలని, ఆరోపణలు చేసి బయటకు వెళ్లడం కాదని సవాల్ చేశారు. లేనిపక్షంలో తమ ప్రకటనను ఉపసంహరించుకోవాలని మంత్రి లోకేష్ పట్టుబట్టారు. ఉర్సాకు తాము ఎలాంటి భూములు కేటాయించలేదని మరోసారి స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకే పరిశ్రమలకు తక్కువ రేటుకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఉర్సా విషయంలో వైసీపీ సభ్యుల ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు.

**లెక్కల్లోకి వెళితే 151 కాస్తా 11 అయ్యాయి :** వైసీపీ సభ్యుల అరుపులు నేపథ్యంలో మంత్రి లోకేష్ కలుగచేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు వినేందుకు ఓపిక పడితే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. వైసీపీ సభ్యులు ఎందుకు అరుస్తున్నారు. సమాధానం చెప్పాలా, వద్దా? నేడు దేశానికి వస్తున్న రూ.100 పెట్టుబడుల్లో 25.3 రూపాయలు ఏపీకి వస్తున్నాయన్నారు. వైసీపీ సభ్యులు అరుపులపై స్పందిస్తూ.. లెక్కల్లోకి వెళితే 151 కాస్తా 11 అయ్యాయి. టీం 11 తయారైంది. దీనిపైనా చర్చిద్దామా? 2014 నుంచి 2019 వరకు వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో చూశాం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచింది. అమర్ రాజాను రాష్ట్రం నుంచి తరిమేశారు. ఆర్సెల్లార్ మిట్టల్ ఎక్కడికీ వెళ్లలేదు. వైసీపీ సభ్యులు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వస్తుంది. మేం భూములు కేటాయించాం. పర్యావరణ అనుమతులు వచ్చాయి. 17 నెలల్లోనే మేం వారిని రాష్ట్రానికి తీసుకువచ్చాం. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ రాబోతోంది. విశాఖలోనే రెండో స్టీల్ ప్లాంట్ ను నిర్మించబోతున్నాం. వైసీపీ సభ్యులు ఎందుకు కంగారు పడుతున్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతాం. మాధవరావు గారికి కొంచెం బీపీ ఎక్కువైంది. బీపీ బిళ్లలు ఇవ్వండి. అప్పుడే కామ్‌గా ఉంటారు.

**ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది :** ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది. పరిశ్రమలు తరిమేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. టీసీఎస్ కు భూమి ఇవ్వడం తప్పా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా భూములు కేటాయిస్తున్నాం. పక్కరాష్ట్రాలతో పోటీ పడాల్సిన అవసరం ఉంది. విశాఖలో ఐటీ ఎకో సిస్టమ్ లేదు. ఇది నిజం. వైసీపీ ఐదేళ్ల కాలంలో విశాఖకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. మేం 18 నెలల్లోనే అనేక పరిశ్రమలను విశాఖకు తీసుకువచ్చాం. విశాఖలో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్నాం. ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నాం. 1994-2004 మధ్య చంద్రబాబు గారు అతి తక్కువ ధరకు ఆనాడు హైదరాబాద్ లో భూములు కేటాయించారు. అందుకే ఐఎస్ బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టీసీఎస్ హైదరాబాద్ లో ఉన్నాయి. నేడు హైదరాబాద్ జీసీసీ కేపిటల్ అయ్యిందంటే దానికి కారణం ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేయడం వల్లే.

**యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం :** ఏపీఐఐసీని కాదని రియల్ ఎస్టేట్ సంస్థలకు ఎందుకు భూములు కేటాయిస్తున్నారని వైసీపీ సభ్యుల ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. ఆనాడు పశ్చిమ బెంగాల్ లో టాటా నానో ఫ్యాక్టరీని తరిమేశారు. దీంతో ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ గారు 99 పైసలకే భూమి ఇస్తామని ఆఫర్ చేయడంతో ఆ ఫ్యాక్టరీని గుజరాత్ కు తీసుకెళ్లారు. దీంతో మొత్తం ఎకో సిస్టమ్ ఏర్పడింది. దానిని ఆదర్శంగా తీసుకుని విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. ఏపీఐఐసీ ఎప్పుడూ ఐటీ భవనాలు నిర్మించలేదు. మిలీనియం టవర్స్ ఒక్కటే నిర్మించారు. ఆ భవనాన్ని ఇప్పటికే లీజ్ కు ఇవ్వడం జరిగింది. లీజ్ వల్ల వచ్చే ఆదాయం చాలా తక్కువ. అందుకే భూమిని అభివృద్ధికి ఇవ్వాలని పాలసీగా పెట్టుకున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. ప్రభుత్వానికి రెండు రూపాయలు ఆదాయం తగ్గినా పర్వాలేదు.. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు మేం కల్పిస్తాం. ఇది మా విధానం. ఆదాయం ఎక్కువ కావాలనుకుంటే అది మీ పాలసీ. ఉద్యోగాల కల్పన అనేది మా ప్రభుత్వ పాలసీ. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లను అభివృద్ధి చేస్తాం. ప్రైవేట్ పార్క్ లను కూడా ప్రోత్సహిస్తాం. సత్వా గ్రూప్ విషయానికి వస్తే.. ఒక్కసారి హైదరాబాద్ వెళ్లి చూడాలి. ఇవన్నీ క్రెడిబులిటీ ఉన్న కంపెనీలు. ఐదారు రాష్ట్రాల్లో అభివృద్ధి చేస్తున్నారు. గ్రేడ్-ఏ ఐటీ ఆఫీస్ కార్యాలయాలు నిర్మిస్తారు. దీంతో ఎకో సిస్టమ్ ఏర్పడుతుంది. అప్పుడే జీసీసీలు వస్తాయి. విశాఖలో గ్రేడ్-ఏ ఐటీ ఆఫీస్ స్పేస్ లేదు.

**విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం :** మొదట దావోస్ సమావేశంలో నేను కాగ్నిజెంట్ సీఈవో రవి గారిని కలిసినప్పుడు 99 పైసలకే భూమి ఇస్తానని నేను కమిట్ అయ్యాను. ఇది నా టెక్నిక్. మొన్నటి దావోస్ కు వెళ్లినప్పుడు విశాఖలో ఎకో సిస్టమ్ అభివృద్ధిపై అడిగారు. ఐటీ కంపెనీలను తీసుకురావడమే కాదు.. మొత్తం ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తేనే ఇవి సస్టైన్ అవుతాయి. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం. మరిన్ని కంపెనీలను తీసుకువస్తాం. ఇప్పటికే ఐదేళ్లు నష్టపోయాం. 18 నెలల్లో ఎవరూ ఊహించని విధంగా పెద్దపెద్ద కంపెనీలను తీసుకువచ్చాం. 99 పైసలకే భూములు కేటాయించిన ఐదు కంపెనీలు 65వేల మందికి ఉద్యోగాలు కల్పించబోతున్నాయి. విశాఖలో ఒక్క ఐటీ రంగం ద్వారా 2029 నాటికి 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవన్నీ వైసీపీ వారికి నచ్చకపోవచ్చు.

**విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన లక్ష్యం :** భూముల కేటాయింపుల్లో పారదర్శకత లేదని, విశాఖలో వారి కుటుంబానికి ఏ విధంగా భూములు కేటాయిస్తారంటూ విపక్ష నేత బొత్స ప్రశ్నించారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. ఐదు కంపెనీలకు మాత్రమే మేం 99 పైసలకు భూములు కేటాయించాం. ఉర్సాకు భూముల కేటాయింపై ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేదు. ఇంకొకరికి ఎవరికో భూమి ఇచ్చారన్నారు. అసలు కేటాయింపే జరగలేదు.. వాకౌట్ చేస్తారు. విపక్ష నేతలు సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. ఒక్క ఐటీ ఉద్యోగం వల్ల పరోక్షంగా ఐదారుగురికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. 65వేల ఐటీ ఉద్యోగాల వల్ల సుమారు మూడున్నర నుంచి నాలుగున్నర లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. 50వేల ఐటీ ఉద్యోగాలు రావడం వల్ల సిటీలో డైరెక్ట్ గా సుమారు బిలియన్ డాలర్లు ప్రతి ఏడాది ఆ ఎకానమీకి వస్తుంది. మా లక్ష్యం 5 లక్షల ఐటీ ఉద్యోగాలు. తద్వారా 10 బిలియన్ డాలర్ల మేర ఎకనామిక్ యాక్టివిటీస్ విశాఖలో జరగాలనేది మా లక్ష్యం.


**భూముల కేటాయింపుల విషయంలో కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు:** వైసీపీ సభ్యులు ఎందుకు వాకౌట్ చేశారో అర్థం కాలేదు. బొత్స గారికి అదొక ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వచ్చి ఆ తలుపు నుంచి వెళతారు. మేం చాలా పారదర్శకంగా భూ కేటాయింపులు చేశాం. వారి దగ్గర నుంచి ఏం తీసుకున్నారని ఆరోపించారు. నన్ను విమర్శించాలనుకుంటే ఒక్క విషయంలో విమర్శించవచ్చు. నేను బాంబే హౌస్ కు వెళ్లాను. టాటా సన్స్ ఛైర్మన్ చంద్ర గారు ఒకసారి కలవాలని చెప్పారు. నేను బాంబే హౌస్ కు వెళ్లాను. బాంబే హౌస్ లో కప్ టీ ఇచ్చారు. నన్ను విమర్శించాలనుకంటే కప్ టీ గురించి విమర్శించవచ్చు. నో ప్రాబ్లమ్. కాగ్నిజెంట్ విషయంలో కూడా నన్ను విమర్శించవచ్చు. వాళ్లు నాకు ఓ కప్ కేక్ ఇచ్చారు. దావోస్ లో వారి ఆఫీసుకు వెళ్లినప్పుడు ఆ రోజు నా పుట్టినరోజు. వారు మర్యాదపూర్వకంగా కప్ కేక్ లో క్యాండిల్ పెట్టి నాతో బ్లో చేయించారు. సింపుల్. అంతేగానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారు. ఉద్యోగాలు కల్పించాలనేది మా లక్ష్యం. మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక్క కియా పరిశ్రమ వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయి. క్లస్టర్ విధానంలో మేం ముందుకు వెళ్తున్నాం. మేం ప్రతి పరిశ్రమను గ్రౌండింగ్ చేస్తాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి. అప్పుడు ఏ చర్యకైనా నేను సిద్ధమని సవాల్ చేశారు. వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని చెప్పారు.

# కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు



(మొదటి పేజీ తరువాయి)
అఫ్లియేషన్ కు ఒక్కొక్క యూనివర్సిటీ పరిధిలో ఒక్కో విధానం పాటిస్తున్నారు. దానిని స్టాండర్డైజ్ చేయడానికి యూనిఫైడ్ యాక్ట్ తేవడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. అఫ్లియేషన్ స్ట్రీమ్ లైన్ చేసి డిజిటలైజేషన్, జియోట్యాగింగ్, ఫోటోస్, వీడియోస్ తో సహా ఆన్ లైన్ లైన్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో పకడ్బందీ నిబంధనలు రూపొందించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామక ప్రక్రియ చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... నన్నయ్య వర్సిటీ ప్రతిష్టాత్మకమైనది, 400కుపైగా అఫ్లియేటెడ్ కళాశాలలు ఉన్న ఏకైక యూనివర్సిటీ. గత ప్రభుత్వంలో మితిమీరిన అక్రమాలు జరిగాయి. ఏవిధమైన మౌలిక సదుపాయాలు, కావాల్సిన సిబ్బంది లేకుండా ముడుపులు తీసుకొని అధికారులు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకే అధ్యాపకుడు అయిదారు కాలేజీల్లో కూడా పనిచేస్తున్నట్లు చూపి అనుమతుల ఇచ్చారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై ఈ అవకతవకలకు పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వాన విద్యావ్యవస్థలో ప్రక్షాళన తెస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కూడా అధికారులు అక్రమాలకు పాల్పడటం దారుణం. అనుమతులు ఇచ్చే సమయంలో టెంపరరీ సినిమా సెట్టింగ్ వేస్తున్నారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతి మూడేళ్లకు ఒకసారి మారుతుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నన్నయ్య యూనివర్సిటీకి కౌన్సిల్ నియమించారు. మంత్రి అనుచరుడు ఒకరు, మాజీ ఎమ్మెల్యే మామ ఒకరిని సభ్యులుగా నియమించారు. వీరితో యూనివ ర్సిటీ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. నన్నయ యూనివర్సిటీ ఏర్పాటు నుంచి అవకతవకలకు అడ్డాగా మారింది. టెండర్ల విషయంలో వారికి నచ్చిన వారికి టెండరు దక్కేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. వారి అక్రమాలకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మద్దతు ఇస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమాలకు రాచబాట వేశారు. గతంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు. బిల్లులు మాత్రం పెద్దఎత్తున డ్రా చేసుకున్నారు. ఫీజుల విషయంలో డీడీలు క్లోనింగ్ చేసి దారుణమైన దోపిడీకి పాల్పడ్డారు. ఎగ్జామినేషన్ ఫీజుకు ఇచ్చిన ఒకే డీడీని పదిహేను కాలేజిలకు అదే నెంబరుతో సబ్మిట్ చేశారు. సీనియర్లను పక్కనబెట్టి చాలామంది జూనియర్లకు ప్రమోషన్లు ఇస్తున్నారు, చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# త్వరలో మెస్ ఛార్జీలు పెంపు



(మొదటి పేజీ తరువాయి)
చదువుతున్న 3, 4 తరగతి విద్యార్థులకు నెలకు రూ.1,150లు, 5 నుంచి 10 తరగతి విద్యార్థులకు రూ.1,400 లు, పోస్ట్ మెట్రిక్ హాస్టళు ,, గురుకులాల్లో ఇంటర్, ఇతర ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు రూ.1,600లు మెస్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. అన్ని పోస్టు మెట్రిక్ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు ఒకేలా రూ.1,600లు మెస్ చార్జీలు చెల్లిస్తున్నామన్నారు. నోడల్ శాఖ సాంఘిక సంక్షేమ శాఖ మెస్ ఛార్జీ రేట్లు సవరించడం, పెంపుదలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ మంత్రులు, సెక్రటరీలతో సమావేశం నిర్వహించారన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బలవర్ధకమైన ఆహారం అందించాలని ఆదేశించారన్నారు. విద్యార్థుల ఆరోగ్యం మెరుగుదలకు న్యూట్రిషన్ నిపుణులతో చర్చించి మెనూ రూపొందించాలన్నారన్నారు. నోడల్ శాఖ ఆధ్వర్యంలో మెస్ ఛార్జీల పెంపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం 66 శాతం మేర మెస్ ఛార్జీలు పెంచిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

**రాష్ట్రంలో కొత్తగా 10 గురుకులాల ఏర్పాటు :** ఆదోని శాసన సభ్యులు డాక్టర్ పీవీ పార్థసారథి అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సవిత సమాధానమిస్తూ, గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. వగత ప్రభుత్వంలోబీసీ హాస్టళ్లు, గురుకులాల్లో కనీస మరమ్మతులు చేయకపోవడంతో బీసీ బిడ్డలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులకు నిధులు మంజూరు చేశామన్నారు. కొందరు శాసన సభ్యులు తమ సొంత నిధులతో బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో మరమ్మతులు చేయించారన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, ఆహారం అందించడంతో పాటు సౌకర్యాలు కూడా అందిస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, యూపీఎస్ లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాయలసీమ, శ్రీకాకుళం వంటి ప్రాంతాల్లో ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటుకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, రాష్ట్రంలో కొత్తగా 10 బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ఇచ్చారన్నారు. 2014-19లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు రూ.80 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఎంజేపీ స్కూళ్లలో సీట్ల కోసం విపరీతమైన డిమాండ్ ఉందని... మరిన్ని అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత తెలిపారు.

# ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటిల్లో శాశ్వత సదుపాయాలకు అవసరమైన నిధుల కోసం ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడాం. ఇందుకోసం కేంద్రప్రభుత్వం కొత్తగా సాస్కీ స్కీమ్ తీసుకొచ్చింది. డీపీఆర్ లు తయారు చేసి ఆ స్కీమ్ ద్వారా కొంత నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు గల అవకాశాలపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఏపీలో ప్రస్తుతం ట్రిపుల్ ఐటీలకు సంబంధించి 4 ఆర్ జీయూకేటీ క్యాంపస్ లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి. నూజివీడు క్యాంపస్ లో పర్మినెంట్ ఫెసిలిటీస్ పూర్తిచేయడానికి రూ.60కోట్లు, అరకు వ్యాలీలో రూ.40 కోట్లు, ఒంగోలు క్యాంపస్ కు రెండు విడతలకు కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పూర్తిచేయడానికి రూ.300 కోట్లు నిధులు అవసరం. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే పిల్లలు అక్కడే పూర్తిచేయాలన్నది మా ఆలోచన. టెంపరరీ అకాడమీ కోసం వేర్వేరు జిల్లాలకు పంపాల్సి వస్తోంది. కేంద్రం నుంచి నిధులు తెచ్చి శాశ్వత సౌకర్యాలను కల్పించి...ఏ క్యాంపస్ లో పిల్లలు చేరారో అదే క్యాంపస్ లో కోర్సు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# వెన్నం రాఘవేంద్ర రెడ్డి మృతికి పివిఎన్ మాధవ్ సంతాపం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** బిగ్ టీవీ న్యూస్ ఛానల్ ఛైర్మన్ వెన్నం విజయ్ తండ్రి వెన్నం రాఘవేంద్ర రెడ్డి మృతిపై ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.
రెడ్యాల గ్రామంలో రాఘవేంద్ర రెడ్డి కన్నుమూశారన్న వార్త చాలా విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం, స్థైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.
రాఘవేంద్ర రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, బిగ్ టీవీ ఛైర్మన్ వెన్నం విజయ్‌కు, వారి కుటుంబ సభ్యులకు పివిఎన్ మాధవ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాయలసీమ నుంచే బీజేపీ విజయ ప్రస్థానం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాయలసీమ నుంచే బీజేపీ విజయ ప్రస్థానం ఉంటుందని, అది కూడా ప్రొద్దుటూరు నుంచే ప్రారంభం అవుతుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు అన్నారు. తిరుమల లడ్డూ విషయంలో వైసీపీ చేస్తున్న ప్రచారంపై ఆయన స్పందించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని వైసీపీ నేతలు 100 శాతం కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆయన విమర్శించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆలయాలపై ప్రత్యక్ష దాడులు జరిగాయని, శ్రీరామ చంద్రుని విగ్రహ శిరచ్ఛేదం, రథాల దగ్ధం వంటి ఘటనలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని రమేష్ నాయుడు చెప్పారు.

ఓర్వలేకే కుట్రలు

కూటమి ప్రభుత్వం తెస్తున్న పెట్టుబడులు తీసుకొస్తుందని, వాటిని ఓర్వలేక జగన్ కుట్రలు చేస్తున్నారని రమేష్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించేందుకు మళ్ళీ ఆలయాలనే వేదికగా చేసుకున్నారని తెలిపారు. శ్రీశైలంలో జరిగిన తాజా ఘటన వెనుక వైసీపీ హస్తం ఉందన్నారు. ఐపాక్ టీం సలహా మేరకే ఆలయాలపై వ్యూహాత్మకంగా దాడులు జరుగుతున్నాయని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి యువతను డ్రగ్స్, బెట్టింగ్‌లకు బానిసలుగా చేశారని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వర్గాల మధ్య విద్వేషాలు నింపే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు వ్యాఖ్యానించారు.

## ఆంధ్రప్రదేశ్‌ను అగ్రశ్రేణి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

క్రీడల అభివృద్ధికి అవసరమైన నిధులు, ఖేలో ఇండియా పథకం కింద రాష్ట్రం నుంచి పంపిన ప్రతిపాదనల ఆమోదం, అలాగే రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక వసతుల విస్తరణకు కేంద్రం నుంచి అదనపు నిధులు మంజూరు చేయాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌ను క్రీడల కేంద్రంగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని మంత్రి స్పష్టం చేశారు. ఈ భేటీలో బీజేపీ జాతీయ నాయకుడు సాయి లోకేష్ పాల్గొన్నారు.

**బెంగళూరు-కడప రైల్వే మార్గానికి వినతి :** అనంతరం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో కలిశారు. బెంగళూరు నుంచి కడప వరకు కొత్త రైల్వే మార్గాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఏర్పాటుతో రాయలసీమ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. రాయలసీమ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఈ రైల్వే లైన్‌పై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ పురందేశ్వరి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ పాల్గొన్నారు.

**కడప విమానాశ్రయానికి మరిన్ని విమానాలు :** కడప విమానాశ్రయం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు విమాన సేవలు పెంపొందించాలని కోరుతూ కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. మెరుగైన విమాన కనెక్టివిటీ కల్పిస్తే రాయలసీమలో వ్యాపారం, పర్యాటకం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. కేంద్రం సహకారంతో క్రీడలు, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను కొత్త దిశలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డిలకు అధికారిక గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటుకు పదేళ్ల ముందే, భారత ప్రజల స్వేచ్ఛ కోసం బ్రిటీష్ పాలకులపై పోరాడిన ధీశాలి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. రేనాడు ప్రాంత ప్రజల కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. అదేవిధంగా 1866లో రాయలసీమలో సంభవించిన భయంకరమైన కరువు సమయంలో, తన యావదాస్తిని ప్రజల ఆకలి తీర్చడానికి ధారబోసిన మహానుభావుడు బుడ్డా వెంగళరెడ్డి అని గుర్తుచేశారు. ఆయన చూపిన చొరవ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మ్యూజియంల ఏర్పాటు అనేది పురావస్తు ఆధారాలు, చరిత్రపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆధునిక సాంకేతికతను జోడించి లివర్చువల్ రియాలిటీ మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి పద్ధతులలో చారిత్రక ఘట్టాలను భవిష్యత్తు తరాలకు అందించే అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతి, వర్ధంతి కార్యక్రమాల క్యాలెండర్‌లో ఈ ఇద్దరు మహానాయకుల వివరాలను పొందుపరుస్తామని, వారిని తగు రీతిలో గౌరవించుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ మహనీయుల సేవలపై కూటమి ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉందని, వారి కీర్తిని పది కాలాల పాటు నిలిపేలా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు.

## ఎలుకలు కరిచిన బాలికల ఘటనపై మంత్రి సత్యకుమార్ స్పందన

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని ఏ కొండూరు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఎలుకలు కరిచిన ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. బాధిత బాలికలకు అందిస్తున్న చికిత్స వివరాలపై ఆయన అధికారులతో ఫోన్ ద్వారా సమీక్షించారు.

ఏడవ తరగతి చదువుతున్న 12 మంది బాలికల శరీరంపై చిన్న ఎలుకల గాట్లు కనిపించాయని అధికారులు మంత్రికి తెలిపారు. వెంటనే వారికి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఇచ్చి, నిర్దేశిత వైద్య ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాద సూచనలు లేవని వెల్లడించారు. భద్రత దృష్ట్యా బాధితులందరిని పాఠశాల ప్రాంగణంలోనే మరో గదిలో ఉంచి పరిశీలన కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, మిగిలిన విద్యార్థులను కూడా అప్రమత్తం చేసి, గాట్లు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని సూచించామని చెప్పారు.

పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సిహెచ్‌వోలు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేయాలని మంత్రి ఆదేశించారు. బాలికలకు వైద్యం అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా తక్షణమే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సత్యకుమార్ అధికారులకు స్పష్టం చేశారు.

# తిరుపతిలో జాతీయ ఆయుర్వేద వైద్య సంస్థ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర బడ్జెట్లో ప్రకటించిన మూడు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూటు ఆఫ్ ఆయుర్వేద (ఏఐఐఏ)ల్లో ఒకదానిని రాష్ట్రానికి కేటాయించాలని ఆయుష్ మంత్రిత్వ శాఖను కోరినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మంగళగిరిలో ఎయిమ్స్ ఉన్నందున ఏఐఐఏను తిరుపతిలో ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. విజయవాడ శివారులోని గొల్లపూడిలో ఉన్న ఆయుష్ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలోని ఆటోనగర్కు తరలించారు. ఈ నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించిన సందర్భంగా మంత్రి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర రాజధాని అమరావతిలో రూ.750 కోట్ల వ్యయంతో 'అపెక్స్ నేచురోపతి నేషనల్ ఇన్స్టిట్యూటు' ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపగా 23 ఎకరాలను శాఖమూరులో కేటాయించినట్లు వెల్లడించారు. రూ.100 కోట్ల వ్యయంతో సెంట్రల్ రీసెర్చి ఇన్స్టిట్యూటు యోగా అండ్ నేచురోపతి (క్రయన్) ఏర్పాటుకు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నందింపాలెం గ్రామంలో 12.5 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆయుష్ వైద్యానికి సంబంధించిన ఈ సంసల ద్వారా ప్రాచీన ఆయుర్వేద, నేచురోపతి వైద్య సేవలు రాష్ట్రంలో మరింత బలోపేతం కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉన్నందువల్లే ఆయుష్ వైద్య సేవలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు

నాటి వైకాపా ప్రభుత్వం తన వాటా కింద నిధులు



ఇవ్వనందున 2021-24 మధ్య కేంద్రం కేంద్ర నుంచి నుంచి నిధులు రాలేదని పేర్కొన్నారు. నాటి జగన్ ప్రభుత్వం ఆయుష్ శాఖ పూర్తిగా నిర్వీర్యంచేసిందని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో అల్లోపతి వైద్యానికి సమాంతరంగా ఆయుష్ వైద్యరంగం బలోపేతానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నానని మంత్రి వెల్లడించారు.

**ప్రొద్దుటూరులో యూనాని వైద్య కళాశాల :** గతంలో ఎన్నడూలేనివిధంగా తొలిసారిగా నేషనల్ ఆయుష్ మిషన్' కింద రాష్ట్రానికి కేటాయించిన రూ.165 కోట్లను ప్రధాని మోదీ కేటాయించారని మంత్రి. సత్యకుమార్ తెలిపారు ఇదేవిధంగా రానున్న సంవత్సరాల్లోనూ ఇదేవిధంగా కేంద్రం నుంచి నిధులు వస్తాయని తెలిపారు. వీటికి అనుగుణంగా ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాలలు, ప్రొద్దుటూరులో యూనాని వైద్య కళాశాలను ఏర్పాటుచేయనున్నామని వెల్లడించారు. స్థల సేకణ ధర్మవరంలో పూర్తయిందని, మిగిలిన చోట్ల వైద్య కళాశాలల ఏర్పాటుకు అవసరమైన సలాలను గుర్తిస్తున్నారన్నారు. సాధ్యమైనంత త్వరగా టెండర్లను పిలుస్తామని తెలిపారు ఒక్కో కళాశాల భవన నిర్మాణాలు, ఇతర వాటికి కలిపి రూ. 70 కోట్ల వరకు ఖర్చు (మొత్తం రూ.210 కోట్లు) అవుతుందన్నారు.

**రూ.90 కోట్లతో ఆరు జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్స్ :** శ్రీకాకుళం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, గుంటూరు జిల్లా తెనాలిలో, ప్రకాశం జిల్లా గిద్దలూరులో, తిరుపతి జిల్లా తిరుపతిలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ రాబోతున్నాయని తెలిపారు. నిర్మాణాల పూర్తయ్యే నాటికి ఒక్కొక్క ఆసుపత్రికి రూ.15 కోట్ల చొప్పున (మొత్తం రూ.90 కోట్లు) ఖర్చు అవుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో మినహా మిగిలినచోట్ల సల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. వీటికి కూడా త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు.

**పోస్టుల భర్తీకి చర్యలు:** ఆయుష్ శాఖలో వివిధ కేటగిరిల్లో 358 పోస్టుల భర్తీని నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా చేపట్టనున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఇందులో వైద్యులు, సైకియాట్రిస్టులు, ఫిజియోథెరపిస్టులు, యోగా ఇన్స్ట్రక్టర్లు, పంచకర్మ థెరపిస్టులు, మల్టీపర్పస్ వర్కర్స్, స్వీపర్లు వంటి పోస్టులు ఇందులో ఉన్నాయి. జిల్లాల వారీగా ఈ పోస్టుల భర్తీకి చర్యలు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.

ఒక ఆయుర్వేద, మూడు హోమియో వైద్య కళాశాలల్లో టీచింగ్, నాన్-టీచింగ్ (140) పోస్టుల భర్తీని ఒప్పంద విధానంలో చేపట్టేందుకు త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నామని మంత్రి వివరించారు.

**ఏప్రిల్ 1 నుంచి 'యూనవర్సల్ హెల్త్ పాలసీ' అమలు!!:** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా వైద్య సేవలను బీమా విధానంలో చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ ఇప్పటికే మొదలైందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో వచ్చే ఏప్రిల్ 1 నుంచి 'యూనవర్సల్ హెల్త్ పాలసీ'ను అమలుచేయాలని భావిస్తున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. 'సంజీవని' కింద రాష్ట్ర ప్రజలందరికీ అవసరమైన రక్త పరీక్షలను ఉచితంగా చేయబోతున్నామని తెలిపారు. విలేకర్ల సమావేంలో ఆయుష్ డైరెక్టర్ దినేష్కుమార్ కొత్తమాసు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండ్యన్, డైరెక్టర్ ఆఫ్ సెక్రెటరీ హెల్త్ చక్రధర్ బాబు, ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠారెడ్డి, జాయింట్ సెక్రెటరీ గోపాలకృష్ణ, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఉద్యోగుల డిమాండ్ల సాధనకై ఏపీ ఎన్జీజీవో నిరసన

● భోజన విరామంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన




**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ నిరసనకు గుంటూరు సిటీ అధ్యక్షులు ఎస్‌పీఎస్ సూరి అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిల చెల్లింపులో జాప్యం అన్యాయమని, వెంటనే వేతన సవరణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన కార్మిక చట్టాలు కార్మికులకు హానికరమని పేర్కొంటూ వాటిని రద్దు చేయాలని కోరారు.

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, మెమో నంబర్ 57ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

పరిశీలకులుగా హాజరైన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు జగదీశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై ఐక్య ఉద్యమం అవసరమని అన్నారు. సామాజిక భద్రత కల్పించే పెన్షన్ విధానం తీసుకురావాలని, పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సంఘాల్లో 62 ఏళ్ల పదవీ విరమణ అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ శ్యాంసుందర్ శ్రీనివాస్, జేఏసీ నాయకులు, ఆరోగ్య విస్తరణాధికారుల సంఘ అధ్యక్షులు శేషగిరి రాజు, ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు, పెన్షనర్స్ సంఘ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, ప్రభుదాస్, గ్రామ--వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, సీఐటీయూ నగర కార్యదర్శి ముత్యాలరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సివిల్ వర్క్ బిల్లులు నిధి పోర్టల్ లోనే ప్రాసెస్ చేయాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, అన్ని సివిల్ వర్క్స్ బిల్లులు తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయవలసి ఉంటుందని, అందరు ఇంజినీరింగ్ అధికారులు, ఆపరేటర్లు సదరు విధానంపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిధి పోర్టల్ లో వర్క్స్, బిల్లుల అప్ లోడ్ పై ఏపి సిఎఫ్ఎస్ఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, అకౌంట్స్, ఆడిట్ అధికారులు, ఆపరేటర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిపాలనలో, అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకతకు రాష్ట్ర ప్రభుత్వం నిధి పోర్టల్ ల్లో డిజిటల్ ఎం.బుక్, ఇతర వివరాలు అప్ లోడ్ చేయాలని మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సివిల్ పనులకు సంబంధించిన అన్ని దశలు అనగా పరిపాలనా అనుమతి, సాంకేతిక అనుమతి, ఒప్పందం నిర్వహణ, మెజర్‌మెంట్ బుక్ నమోదు మరియు చెల్లింపుల ప్రక్రియలు పూర్తిగా నిధి మాడ్యూల్ ద్వారానే నిర్వహించబడున్నారు. ఇప్పటికే ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అన్ని క్యాడర్ అధికారులకు నిధి పోర్టల్‌పై ప్రాథమిక శిక్షణ ఇవ్వబడినప్పటికీ పనుల నాణ్యతను మరింత మెరుగుపరచడం, పనుల ప్రక్రియను వేగవంతం చేయుటకు, ఏపిసిఎఫ్ఎస్ఎస్ విభాగ నలుగురు సభ్యులతో కూడిన శిక్షణ బృందం ద్వారా శిక్షణ కార్యక్రమం జరిగిందన్నారు. శిక్షణ ద్వారా నిధి మాడ్యూల్‌లో సివిల్ పనుల నిర్వహణ మరింత సులభంగా, వేగంగా మరియు సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు.

## ముగిసిన శాస్త్రీయ సంగీత ఉత్సవములు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** కళల కాణాచి తెనాలిలో శాస్త్రీయ సంగీత వికాసానికి, విశిష్ట ప్రోత్సాన్ని ఇచ్చిన శ్రీసీతారామగానసభ ద్వారా ఏర్పాటు చేసిన శాస్త్రీయ సంగీత ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. స్థానిక బోస్ రోడ్ లోని శ్రీవాసవీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో, ఈనెల 10న, ప్రారంభించిన శాస్త్రీయ సంగీత ఉత్సవాలలో, ముగింపుగా, గురువారం సాయంత్రం గుంటూరుకు చెందిన ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి భాగతార్ హరికథాగానం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. విజయవాడ వాసి పాలపర్తి నాగేశ్వరరావు వయోలిన్, కెవి. రామకృష్ణ మృదంగ సహకారం అందించారు. నారుమంచి సుబ్బారావు, పిరాట్ల నారాయణమూర్తి లను, స్మరించుకుంటూ నిర్వహించిన సంగీత ఉత్సవాలను, సంస్థ కార్యవర్గం పిరాట్ల రమణి, కారదర్శి దుర్భాహరిబాబుశాస్త్రీ, కానూరు వెంకట రామకృష్ణ, దుర్గా,నరసింహ తదితర సభ్యులు పర్యవేక్షించారు. శాస్త్రీయ సంగీతాభిమానులు విశేషంగా పాల్గొన్నారు.

## ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




**బ్రహ్మంగారి మఠం(జర్నలిస్ట్ ఫైల్):** కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కార్మిక హక్కులను కాపాడుకుందామని ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వి బి జి రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గండి సునీల్ కుమార్ సిఐటియు సీనియర్ నాయకులు గండి గురయ్య లు డిమాండ్ చేసారు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఐదు రోడ్ల కోడలు వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం మానవహారం నిర్వహించడం జరిగింది అలాగే తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన నిరసన తెలిపి అనంతరం ఆర్.ఐ లీల కృష్ణ యాదవ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకురాలు మంజుల ప్రభావతి అనురాధ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక గోడు వినకుండా వారి హక్కులను హరిస్తున్నది అన్నారు. సమ్మె చేసుకునే హక్కు,సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు అందరికీ ఉన్నదని అన్నారు. రాజ్యాంగ హక్కులను హరించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు ఉన్నదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు చెప్పినట్టు సమాన పనికి సమాన వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పిన ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రం విధానాలకు మద్దతు ఇస్తున్నదని కార్మిక హక్కులను తాకట్టు పెడుతున్నాదని అన్నారు. అందులో భాగంగానే మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానాలు వి బి జి రామ్ జి పథకాన్ని తెచ్చి గ్రామీణ కూలీలకు అన్యాయం చేసిందని అన్నారు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసి ప్రైవేటుపరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యాయం చేసే విధానాన్ని రద్దు చేసుకోవాలని లేకుంటే రాబోవు రోజులలో కార్మికుల సత్తా చాటే పరిస్థితి వస్తుందన్నారు కార్యక్రమంలో అన్నపూర్ణ లతాదేవి రాణి పద్మ శ్రీదేవి నాయకులు భాస్కర్ ఆంజనేయులు శీను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అరవింద్ నాయకులు ప్రదీప్ దేవ గురయ్య చిన్నప్ప లు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంతో రాజకీయాలు చేయద్దు

● ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం



**ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్ ):** సనాతన ధర్మాన్ని రాజకీయాలకు వాడుకొవద్దని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తో చెలగాటం మంచిది కాదని ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నారాయణం వేణుగోపాల్, జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి అన్నారు. గురువారం ఒక ప్రకటనలో వైఎస్ఆర్సిపి నాయకుడు కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలని ఖండించారు. పవిత్ర తిరుమల లడ్డు విషయంలో సిట్ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత తిరుమల క్షేత్రంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి జరిపే నిత్య కైంకర్యాలు, సనాతన సాంప్రదాయాలు పర్యవేక్షణ చేసే పెద జీయర్ స్వామి కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అనుకూలంగా మాట్లాడారని,లాబీయింగ్, పైరవిలకు పాల్పడ్డారని అనటం హిందూ సమాజాన్ని అవమాన పరచటమే అన్నారు. వారి హయాంలో టీటీడీ లో జరిగిన తప్పిద్దాలు లడ్డు ప్రసాదం, క్యూలైన్లో పాలల్లో కల్తీ,అన్నదానం లో పురుగులు పట్టిన బియ్యం వాడటం, తిరుమల కొండ పై అన్య మత ప్రచారాలను నియంత్రించ లేకపోవటం వంటి తప్పిద్దాలు మరుగున పెట్టి పెద జీయర్ స్వామి మమల్ని విమర్శించారని అనటం హాస్యాస్పదం అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిత్యం కోట్లాదిమంది సేవలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సంప్రదాయాలను పర్యవేక్షించే పెద జీయర్ స్వామివారిని, మఠాలను, పీఠాధిపతులను విమర్శించటం వాళ్ళని రాజకీయాలకు ముడి పెట్టడం హర్షణీయం కాదన్నారు.

ఇప్పటికైనా సిట్ నివేదికను గౌరవిస్తూ తాము చేసిన తప్పులను అంగీకరిస్తూ కరుణాకర్ రెడ్డి స్వామివారికి క్షమాపణలు కోరుకోవాలని సనాతన సాంప్రదాయాలని పీఠాధిపతులు, మఠాధిపతులను రాజకీయాల్లోకి లాగరాదని హితవు పలికారు.

## ఏపీ హై కోర్టు అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి బాధ్యతల స్వీకరణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు. హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదనపు న్యాయమూర్తి బాలాజి మెడమల్లి వైయస్సార్ కడప జిల్లా రాజంపేటలో జన్మించారు. హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న ఆయన న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2004 నుండి 2006 వరకు ఏజీపీగా పనిచేశారు. 2018లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా సేవలందించారు.

ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,అదనపు సొలిసిటర్ జనరల్ చల్ల ధనంజయ,అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ రాత పరీక్షను వాయిదా

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు చైర్మన్, ఫ్జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, గుంటూరుజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రెగ్యులర్ ప్రాతిపాదికన పని చేసేందుకు రికార్డు అసిస్టెంట్ ,పోస్టులకు తేదీ 14.02.2026న పరీక్ష నిర్వహించేందుకు నిర్ణయించారు..అయితే ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు తేదీ :14.02.2026న డేటా ఎంట్రీ ఆపరేటర్ , ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ , పోస్టుకు నిర్వహించే రాత పరీక్షను వాయిదా వేశారు. తదుపరి రాత పరీక్ష తేదీని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తెలియజేస్తామని గురువారం ప్రకటించారు. రికార్డు అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్షలు యధావిధిగా 14.02.2026 ఉదయం 9.30-11 వరకు పట్టాభిపురంలో జ్యూట్ మిల్ ఎదురుగా ఉన్న టి.జె.పి.ఎస్ కళాశాలలో నిర్వహిస్తామని ప్రకటించారు అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలి స్పష్టం చేశారు.

# ప్రజాక్షేత్రంలో దూసుకెళ్తున్న బీసీవై పార్టీ

## పార్టీ పదవుల మూడో జాబితా విడుదల

### నెల్లూరు, అల్లూరి సీతారామరాజు, తిరుపతి జిల్లాల్లో వివిధ పదవులకు నూతన సారథులు నియామకం

**మంగళగిరి, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ మరో ముందడుగు వేశారు. పార్టీ పదవుల నియామకాలకు సంబంధించి, ఆయన బుధవారం నాడు మూడో జాబితాను విడుదల చేశారు. మూడో జాబితాలో భాగంగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నుంచి నియోజకవర్గ ఇన్ చార్జ్ వరకు అనేక పదువులకు నాయకులను నియమించారు, ప్రధానంగా నెల్లూరు, అల్లూరి సీతారామరాజు, తిరుపతి జిల్లాలకు సంబంధించి వివిధ స్థాయిలలో పలువురు నాయకులను కీలక పదవులలో నియమించారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలతో పాటు, వివిధ అనుబంధ సంఘాలలో నూతన నాయకులకు బాధ్యతలు అప్పగించారు.నూతనంగా నియమితులైన నాయకులందరూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన నిలబడాలని రామచంద్రయాదవ్ పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని నియామకాలతో పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు.

# కరాటేలో కెబిఎన్ విద్యార్థులకు పతకాలు




**విజయవాడ, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన తాడేపల్లిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో తమ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు 'కటా', 'కుమితే' విభాగాల్లో పతకాలు సాధించినట్లు కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికల 'కటా' విభాగంలో బి.కృతఘ్ను ప్రథమ, అయేషా కౌశర్, జి.ధర్మిక తృతీయ స్థానాలు సాధించినట్లు చెప్పారు. బాలుర 'కటా' విభాగంలో సిహెచ్. సాయి స్మరణ్ ప్రథమ, బి.రక్షణ్, ఎన్.ఉమేష్ చంద్ర ద్వితీయ, కె.తనీష్ సాయి తేజ, డి.కష్యంత్ తృతీయ స్థానాలు పొందినట్లు చెప్పారు. కరాటే శిక్షకురాలు జి.వరలక్ష్మి మాట్లాడుతూ బాలిక 'కుమితే' విభాగంలో బి.కృతఘ్ను, జి.దర్మిక తృతీయ స్థానాలు పొందగా, బాలుర 'కుమితే' విభాగంలో సిహెచ్.సాయిస్మరణ్ ద్వితీయ, బి.రక్షణ్, ఎన్. ఉమేష్ చంద్ర, కె.తనీష్ సాయి తృతీయ స్థానాలు పొందినట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ విజేతలను అభినందించారు.

# శైవభక్తులకు ఉచిత వైద్య శిబిరం

## లీ ఫార్మా.. ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో

**అమరావతి, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**



మహాశివరాత్రి మహాపర్వదినాన్ని పురస్కరించుకుని పాదయాత్రగా శ్రీశైలం వెళ్లే శైవభక్తుల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని లీ ఫార్మా, ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. మానవతామూర్తిగా, ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన స్వర్గీయ ఆళ్ల నాగిరెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా ఈ వైద్య సేవలు అందించబడుతున్నాయి. అలాగే నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా నిలిచిన స్వర్గీయ ఏలూరి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం స్థాపించిన ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహాశివరాత్రి సందర్భంగా దొర్నాల నుంచి నడకదారిలో శ్రీశైలం చేరుకునే భక్తులకు కాళ్ల నొప్పులు, జ్వరం, తలనొప్పి, అలసట, బీపీ, షుగర్ వంటి సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేయనున్నారు. ఈ సేవా కార్యక్రమం ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు కొనసాగుతుందని డాక్టర్ ఏలూరి రామచంద్రరెడ్డి తెలిపారు. "శరీరారోగ్యమే శివారాధనకు ఆధారం" అన్న భావంతో భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ శిబిరం దొర్నాలలో నీలంపాటి అమ్మవారి గుడి ఎదురుగా, శ్రీశైలం రోడ్డులో నిర్వహించబడుతుందని వివరించారు. "హర హర మహాదేవ" నామస్మరణతో సాగుతున్న పాదయాత్రలో ఈ వైద్య శిబిరం భక్తులకు శివానుగ్రహంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# రూ.6 కోట్లతో నూజివీడు పట్టణ అభివృద్ధి పనులు ప్రారంభం

## స్మార్ట్ సిటీ లక్ష్యంగా ముందడుగు: మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

నూజివీడు పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి సుమారు రూ.6 కోట్ల గ్రాంట్లు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మండలాల్లో బీటీ, సీసీ రోడ్లు విస్తృతంగా నిర్మించిన మంత్రి, పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, పార్కు మరియు స్మశానవాటిక అభివృద్ధి వంటి పనులు చేపట్టారు.ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాజీవ్ సర్కిల్ వరకు రూ.61 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, చిన గాంధీ సెంటర్ నుంచి హనుమాన్ జంక్షన్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు రోడ్డు విస్తరణకు రూ.1.32 కోట్లు మంజూరు చేశారు. సెంట్రల్ లైటింగ్ కోసం రూ.63 లక్షలు, సీసీ రోడ్ల అభివృద్ధికి రూ.1 కోటి, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ అభివృద్ధికి రూ.1.64 కోట్లు, పార్కు అభివృద్ధికి రూ.40 లక్షలు, స్మశానవాటిక అభివృద్ధికి రూ.40 లక్షలు కేటాయించారు. ఈ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయనున్నట్లు తెలిపారు. పట్టణాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ఇప్పుడు రహదారులు, లైటింగ్, మౌలిక వసతులు కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు అభివృద్ధికి మంత్రి కొలుసు పార్థసారధి శాశ్వత చిరునామాగా నిలుస్తారని స్థానికులు పేర్కొన్నారు.

# ఏపీలో వృద్ధి లక్ష్యంగా రియల్ ఎస్టేట్ ప్రణాళికలు

- జాతీయ పట్టణాభివృద్ధి సదస్సుకు ఏపీ సిద్ధం




**విజయవాడ, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆంధ్రప్రదేశ్‌లో విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు, పట్టణీకరణను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం సిద్ధమైంది. ఈనెల 13, 14వ తేదీల్లో న్యూఢిల్లీలోని 'యశోభూమి'లో జరగనున్న 'జాతీయ పట్టణ, రియల్ ఎస్టేట్ అభివృద్ధి సదస్సు 2026'లో నరెడ్కో ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధులు పాల్గొననున్నారు. అమరావతి, విశాఖపట్నం సహా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో జరుగుతున్న అభివృద్ధిని, పెట్టుబడి అవకాశాలను ఈ వేదిక ద్వారా దేశవ్యాప్త పారిశ్రామికవేత్తల ముందు ఉంచనున్నారు. ఈ సందర్భంగా నరెడ్కో ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జీ చక్రధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం స్థిరమైన వృద్ధిని సాధిస్తోందన్నారు. భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన రవాణా సౌకర్యాలు రాష్ట్రవ్యాప్తంగా పట్టణ కేంద్రాల వేగవంతమైన విస్తరణ ఈ వృద్ధికి ప్రధాన కారణాలు అన్నారు. క్వాంటం వ్యాలీలు, ఇన్నోవేషన్ హబ్‌లు, ఐటీ రంగం, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ కారిడార్లు, ఆటోమొబైల్ పరిశ్రమలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, మెట్రో ప్రాజెక్టులు, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు, వేర్‌హౌస్‌లు, లాజిస్టిక్స్, షిప్పింగ్, ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌లలో వ్యూహాత్మక పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ తన పట్టణాభివృద్ధి ప్రయాణాన్ని, భవిష్యత్తు ప్రాధాన్యతలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు సిద్ధమవుతోందన్నారు. ఈ సదస్సు వివిధ రాష్ట్రాలు తమ అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను పంచుకోవడానికి ఒక వేదికగా నిలవనుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఈ వేదికపై ప్రధానంగా ఈ క్రింది అంశాలను ప్రదర్శించనుందని పేర్కొన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల బలోపేతం, గృహాల లభ్యతను పెంచడమన్నారు. అమరావతి, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు వంటి నగరాలతో పాటు ఎదుగుతున్న ఇతర పట్టణ కేంద్రాల ప్రణాళికాబద్ధమైన వృద్ధి కూడా అన్నారు. మెట్రో రైలు విస్తరణ, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్ హబ్‌లు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌లపై ప్రత్యేక దృష్టి ఉందన్నారు. సులభతర వాణిజ్యం, నియంత్రణ సంస్కరణలు, సాంకేతికతతో కూడిన పాలన ద్వారా రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రం సాధించిన విజయాన్ని దేశవ్యాప్త పరిశ్రమల భాగస్వాముల ముందు ప్రదర్శించనున్నారని తెలిపారు. దేశ రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం ఒక కీలక దశలోకి ప్రవేశిస్తోందన్నారు. స్థిరమైన ఆర్థిక వృద్ధి, వేగవంతమైన పట్టణీకరణ, ప్రభుత్వ అనుకూల విధానాలు దీనికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని తెలిపారు. 2047 నాటికి దేశంలో పట్టణీకరణ 50 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్న నేపథ్యంలో సమర్థవంతమైన, పారదర్శకమైన, సాంకేతికతతో కూడిన పట్టణాభివృద్ధి వ్యవస్థల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పట్టణాలలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, పెట్టుబడిదారుల నమ్మకాన్ని బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక వృద్ధికి అవసరమైన కార్యాచరణను రూపొందించడమే ఈ సదస్సు లక్ష్యమన్నారు. మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్లు, విమానాశ్రయాలు, హైవే కనెక్టివిటీలో నిరంతర పెట్టుబడుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ రూపురేఖలు మారిపోతున్నాయని తెలిపారు. ఇది విశాఖపట్నం, విజయవాడ, అమరావతి, తిరుపతి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలను వేగవంతం చేస్తోందన్నారు. మెరుగైన విధానాలు, మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి ఫలితంగా నివాస, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో కొత్త అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ సాధించిన పట్టణాభివృద్ధి అనుభవాలను పంచుకోవడానికి, సమగ్ర వృద్ధిపై జరిగే చర్చల్లో భాగస్వాములు కావడానికి నరెడ్కో ఆంధ్రప్రదేశ్ ఆసక్తిగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరెడ్కో చైర్మన్ డాక్టర్ నిరంజన్ హిరానందని మాట్లాడుతూ భారతదేశ వృద్ధి పథంలో అత్యంత కీలకమైన సమయంలో ఈ 'జాతీయ పట్టణ మరియు రియల్ ఎస్టేట్ అభివృద్ధి సదస్సు 2026' జరుగుతోందని తెలిపారు. రియల్ ఎస్టేట్ అనేది కేవలం ఒక ప్రత్యేక రంగం మాత్రమే కాదని, ఇది ఆర్థిక విస్తరణకు, ఉపాధి కల్పనకు, పట్టణ పరివర్తనకు ప్రధాన చోదక శక్తిగా మారిందని పేర్కొన్నారు. రవాణా ఆధారిత అభివృద్ధి, నియంత్రణ సంస్కరణలు, సంస్థాగత పెట్టుబడులు, డిజిటల్ గవర్నెన్స్‌పై ఈ సదస్సులో జరిగే లోతైన చర్చలు భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే రియల్ ఎస్టేట్ వ్యవస్థకు బాటలు వేస్తాయన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభా నేపథ్యంలో 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు అనుగుణంగా, విభిన్న వాటాదారులను, వినూత్న ఆలోచనలను ఒకచోట చేర్చి ప్రపంచ స్థాయిలో పోటీ పడగల స్థిరమైన పట్టణ వ్యవస్థను నిర్మించడానికి ఈ సదస్సు ఒక కీలక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నరెడ్కో అధ్యక్షుడు ప్రవీణ్ జైన్ మాట్లాడుతూ నిర్మాణాత్మకమైన చర్చలు, ఆచరణాత్మక సంస్కరణల ద్వారా మాత్రమే స్థిరమైన పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సదస్సు ప్రధానంగా నియంత్రణల సమన్వయం, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించడం, సాంకేతికతను అందిపుచ్చు కోవడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. ఈ రంగం తదుపరి దశ వృద్ధికి ఇవి అత్యంత అవసరం అన్నారు.

# రైజ్ నైపుణ్యంతో ఆర్థిక స్వావలంబన

- మహిళల ఉపాధిని విస్తృతం చేసే కార్యక్రమాలు
- వన్ ఫ్యామిలీ -- వన్ ఆంత్రప్రెన్యూర్ దిశగా అడుగులు
- కొనసాగుతున్న సోలార్ టెక్నీషియన్ శిక్షణ



**గుంటుపల్లి, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రం ద్వారా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఆధునిక నైపుణ్యాలు, వ్యాపార నిర్వహణ పాఠాలు, డిజిటల్ పరిజ్ఞానం అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళల ఉపాధిని విస్తృతం చేసే సమగ్ర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేక శిక్షణలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మార్గదర్శకత అందిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల్లో వ్యాపార నైపుణ్యాల పెంపు, చిన్న మరియు సూక్ష్మ వ్యాపారాల స్థాపనకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు."వన్ ఫ్యామిలీ -- వన్ ఆంత్రప్రెన్యూర్" లక్ష్యంతో ప్రతి కుటుంబంలో కనీసం ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది. దీనివల్ల కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, సమాజంలో మహిళల సాధికారతకు దోహదపడుతుంది. రైజ్ కేంద్రం ద్వారా నిరంతర శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ రంగం ప్రస్తుతం వడివడిగా ముందుకెళ్తున్న నేపథ్యంలో స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతం కానున్నాయి.

## రోడ్డు ప్రమాదాల నివారణకు

# ఉదయం నుంచే విస్తృత వాహనాల తనిఖీలు

- ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడం, ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించడం లక్ష్యంగా ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం ఐపీఎస్ పర్యవేక్షణలో ఈ డ్రైవ్ చేపట్టారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణకు ఎంత ముఖ్యమో వివరించారు. హెల్మెట్ ధరించడం వల్ల తలకు తీవ్ర గాయాల నుంచి రక్షణ లభిస్తుందని తెలియజేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే జరిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాల గురించి స్పష్టంగా వివరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసులు తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు

- నివాళులర్పించిన బిజెపి శ్రేణులు



**గన్నవరం, ఫిబ్రవరి 12 (జర్నలిస్ట్ ఫైల్)**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, 'ఏకాత్మ మానవతావాద' సిద్ధాంతకర్త 'అంత్యోదయ' కార్యక్రమ ప్రదాత స్వర్గీయ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని, గన్నవరం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు నీలం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి మాట్లాడుతూ, సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' సంకల్పం దీన్ దయాళ్ దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. బిజెపి మూల సిద్ధాంతాల నిర్మాణంలో ఆయన పాత్ర అజరామరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాదెండ్ల మోహన్ , మహిళా మోర్చా స్టేట్ సెక్రటరీ కానూరు శేషు మాధవి , కురుమద్దాల ఫణి కుమార్ , స్టేట్ విద్యుత్ సెల్ మల్లికార్జున రాజు , గన్నవరం మండలం వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ , నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి , గన్నవరం జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణ , మండలం జనతా వారిది కో-కన్వీనర్ వెంకట బాలాజీ , యువ మోర్చా నాయకులు పాము సిద్దు , గన్నవరం మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , మండల ట్రెజరర్ అప్పల ఆనంద్ , సీనియర్ నాయకులు కోటేశ్వరరావు , ఉంగుటూరు మాజీ అధ్యక్షులు రామకోటి , చంటిబాబు తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మంగళగిరి శిలా శాసనాల డిజిటలైజేషన్‌కు శ్రీకారం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ చారిత్రక వారసత్వాన్ని భద్రపరచే దిశగా భారత్ శ్రీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చెన్నై పురావాస్తు ఒ పురాతత్వ శాఖ (ఏఎస్ఐ)శాసన విభాగం బృందం శిలాశాసనాల డిజిటలైజేషన్ కార్యక్రమానికి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శ్రీకారం చుట్టారు. గురువారం మంగళగిరి దేవస్థానం నందు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా చెన్నై ఎపీ గ్రాఫి సూపరింటెంట్ డాక్టర్ ఎం ఏసుబాబు బృందం శ్రీకృష్ణదేవరాయల కాలం స్థానిక రాజుల కాలం నుండి నుండి 18 శతాబ్దం వరకు శిలా శాసనాలు ను సాంకేతికత విధానంతో పరిశీలన జరిపి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యేసు బాబు మాట్లాడుతూ విజయవాడ కనకదుర్గ ఆలయం వద్ద పక్కన అక్కన్న మాదన్న గృహాల వద్ద శిలా శాసనాలు, పాత శివాలయం వద్ద శాసనాలను అధ్యయనం చేయటం జరిగిందన్నారు. పురాతన దేవాలయాలు, శిలా నిర్మాణాలు, కోటలు మరియు ఇతర చారిత్రక కట్టడాలపై చెక్కబడిన శాసనాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ రూపంలో భద్రపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. శిలా శాసనాల లిపి ఆధారంగా స్థానిక భాషలలో అనువాదింప చేయటం జరుగుతుందన్నారు. హైటెక్ సాంకేతికత వినియోగం ప్రాజెక్ట్‌లో భాగంగా 4 కె/8 కె ఫోటోగ్రఫీ, 3 డి లేజర్ స్కానింగ్, ఫోటోగ్రామెట్రీ వంటి పద్ధతులు వినియోగిస్తున్నట్లు తెలిపారు. చెదిరిపోతున్న అక్షరాలను స్పష్టంగా గుర్తించి డేటాబేస్‌లో నమోదు చేయడం తద్వారా భవిష్యత్ తరాలకు ఈ శాసనాలు శాశ్వతంగా అందుబాటులో ఉంటాయని పరిశోధకులకు సౌలభ్యండిజిటలైజ్ చేసిన శాసనాలను ఆన్‌లైన్ ఆర్కైవ్‌లో భద్రపరచి, పరిశోధకులు, విద్యార్థులకు అందుబాటులో ఉంచనున్నారు. మంగళగిరి పరిధిలోని చారిత్రిక ఆధారాలు, శిలాశాసనాలను అధ్యయనం చేసి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము ఆలయ అధికారులకు త్వరలో నివేదిక అందజేయడం జరుగుతుందని ఏసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్ కుమార్, ఫ్రీలాన్స్ ఆర్కియాలజిస్ట్ కోటా రామ్ గంగాధర్, చెన్నై పురాతత్వ శాఖ ఏపీగ్రాఫి స్టాంపేజ్ మెకానిక్ ఎస్ అలిగేషన్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## హజ్ యాత్రికుల ఆరోగ్య భద్రతే ప్రథమ ప్రాధాన్యం



○ **ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ జనాబ్ షేక్ హసన్ బాషా**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్):** పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ జనాబ్ షేక్ హసన్ బాషా పేర్కొన్నారు. గురువారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి లో హజ్ యాత్రికుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ క్యాంపును చైర్మన్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ హసన్ బాషా మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికుడికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం అవసరమైన మెనింజైటిస్ పోలియో, సీజనల్ ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. యాత్రికులు సౌదీ అరేబియాలో ఉన్నప్పుడు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా, వారు క్షేమంగా యాత్రను ముగించుకుని తిరిగి రావాలన్నదే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు హజ్ కమిటీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. వ్యాక్సినేషన్ పూర్తయిన యాత్రికులకు మెడికల్ సర్టిఫికెట్లను అందజేశారు. యాత్రికులు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, యాత్రను విజయవంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనాబ్ నమడ్ ఫరూఖ్, గుంటూరు సమగ్ర ఆసుపత్రి వైద్యులు, హజ్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్ ):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాకుమాను లో సమ్మె ర్యాలీ విజయవంతం గా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం కాకుమాను మండల కేంద్రము లోని స్టేట్ బ్యాంక్ వద్దనుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జి. రమణ, సిఐటియు మండల నాయకులు కందుల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రం దుర్మార్గంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. కార్మికులు ఉన్న హక్కులను లేకుండా చేస్తున్నారన్నారు.

మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టానికి సవరణ చేసి, పేరు మార్చి నిధుల కేటాయింపులు తగ్గించారని తెలిపారు. అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, పంచాయతీ వర్కర్లకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని కోరారు. నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు నియంత్రించాలని కోరారు. పెట్టుబడుదారులకు వేలకోట్ల రాయితీలు ఇస్తూ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు.

రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, పంటల భీమా పథకాన్ని ప్రభుత్వాలే ఉచితంగా అమలు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. కాకుమాను ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి సమస్యల గురించి తహశీల్దార్ బి. వెంకట స్వామి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఏ. శ్రీ వాసవి, పి. శశికళ,రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, ప్రజా సంఘాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం రానివ్వకండి : ఎమ్మెల్యే నసీర్

○ **రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రత్యేక దృష్టి సారించండి**

○ **సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

○ **విద్యుత్ శాఖ అధికారులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్):** రంజాన్ పండుగ నేపథ్యంలో మసీదుల వద్ద విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మసీదుల వద్ద విద్యుత్ వ్యవస్థ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా విద్యుత్ లైన్ల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాలలో ప్రజల అవసరం మేరకు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. సెలూన్లకు సైతం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

## సానుకూల దృక్పథం పెంచాలి : కలెక్టర్ అన్సారియా



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై ప్రజల సానుకూల దృక్పథం పెరగాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ప్రజల సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పై సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో అమలు పక్కాగా ఉండాలని, అందుకు తగిన పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచి పర్యవేక్షణ చేయడం వలన పరిస్థితుల్లో మార్పులు వస్తాయని స్పష్టం చేశారు. ఎక్కడ ఇబ్బందులు ఉన్నాయో గుర్తించాలని, వాటిని పరిష్కరించుకుంటూ పథకాలు, కార్యక్రమాలు, సేవలు చక్కగా అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు మంచి సేవలు అందించడం ద్వారా ఉద్యోగ నిర్వహణలో సంతృప్తి లభిస్తుందని ప్రతి ఉద్యోగి గుర్తించాలని ఉద్బోధించారు. ప్రజలకు మంచి సేవలు అందించడం బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిగ్రీ కళాశాలలలో అందుబాటులో ఉన్న కోర్సులు, వాటి వలన ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పట్ల విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు త్వరలో పరీక్షలు రాయనున్నారని, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో ముఖాముఖి మాట్లాడి ఎక్కువ మంది విద్యార్థులు చేరుటకు కృషి చేయాలని ఆదేశించారు. మంచి ఫలితాలు తీసుకురావడం వలన భవిష్యత్తులో ఎక్కువ మంది చేరుటకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.

పౌర సరఫరాల శాఖ సరఫరా చేస్తున్న సరుకులు ప్రజలకు సకాలంలో అందడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ప్రజలకు రేషన్ అందటం వలన సానుకూల దృక్పథం ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి నెల 26 నుండి 30వ తేదీ వరకు వృద్ధులకు, దివ్యాంగులకు విధిగా ఇంటి వద్ద రేషన్ అందించడం వలన సానుకూల దృక్పథం పెరుగుతుందని అన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారులను చైతన్య పరచాలని, వారికి చెల్లించే బిల్లుల చెల్లింపు వివరాలు తెలియజేయాలన్నారు. తద్వారా త్వరగా గృహ నిర్మాణ ప్రక్రియ పూర్తి కాగలదని ప్రజల సానుకూల దృక్పథం పెరగగలదని పేర్కొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండటంతో పాటు, సిబ్బంది అందుబాటులో ఉండి, కాల్ అందిన వెంటనే సమస్య పరిష్కారం చేయడం వలన విద్యుత్ విభాగంలో సానుకూల దృక్పథం పెరగ గలదని సూచించారు. డిగ్రీ కళాశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కళావతి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి. కోమలి పద్మ, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, సి.పి.డి.సి.ఎల్ ఎస్.ఇ రమేష్, గనుల శాఖ ఉప సంచాలకులు ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితమై కొనసాగిన కార్మిక సంఘాల భారీ ప్రదర్శన



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** లేబర్ కోడ్ చట్టాలు రద్దుఅయ్యే కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాలు సంఘటితమై ఉద్యమించాలని కార్మిక సంఘాల నాయకులు దేశవ్యాప్త సమ్మె సందర్భంగా పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.

గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సెంటర్ నుండి ప్రారంభమైన కార్మిక సంఘాల ప్రదర్శన, మెయిన్ రోడ్ గాంధీ చౌక్, బోస్ రోడ్డు, మీదుగా చినరావూరు పార్క్ వరకూ భారీ నిరసన ప్రదర్శన కొనసాగింది.

సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కె.బాబు ప్రసాద్, తెనాలి కమిటీ నాయకులు షేక్ హుస్సేన్ వలి నేతృత్వంలో జరిగిన ర్యాలీ ప్రదర్శనలో పలు ప్రజా సంఘాలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గున్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ బాబు ప్రసాద్ సుధీర్ఘ ప్రసంగం చేశారు. సీపీఎం లిబరేషన్ నాయకులు వెంకట సుబ్బారావు, తెనాలి బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ నాయకులు శివనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తెనాలి కమిటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు, మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షురాలు మంద్రు మరియమ్మ, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఝాన్సీ, తెనాలి డాల్ మిల్లర్స్, రైస్ మిల్ బజార్ ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఎలమంద, మార్కెట్ యార్డ్ హమాలి, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చప్పిడి వీరంజనేయులు, రాష్ట్ర గిడ్డంగి సంస్థ, బ్రెవరేజస్ కార్పొరేషన్ ముఠా యూనియన్ నాయకులు మల్లికార్జునరావు, ఏపీ ఎన్జీవో తరపున కృష్ణ మోహన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అహ్మద్ హుస్సేన్, తదితరులు కార్మిక హక్కులు, చట్టాలపై మాట్లాడారు. ఈక్రమంలో కార్మికుల హక్కులు హరించే నల్లచట్టాల పట్ల,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిపిఐ తెనాలి కమిటీ నాయకులు బొల్లిముంత కృష్ణ, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్. తెనాలి డివిజన్ నాయకులు అంబటి శ్యామ్ సాగర్, కార్యదర్శి అచ్యుత సాంబశివరావు, సీనియర్ పాత్రికేయులు ఎస్.ఎస్ జహీర్, దాసరి వెంకటేశ్వరరావు పాల్గున్నారు.

## జంట మరణాలపై సమగ్ర దర్యాప్తును జరపాలి

○ **మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 50 లక్షలు చెల్లించాలి**

○ **ఎమ్మార్పీఎస్ జాతీయ నేత సోట్టా నరేంద్ర**



**బ్రహ్మంగారి మఠం(జర్నలిస్ట్ ఫైల్):** బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని ఈనెల 5 మరియు 6వ తేదీల్లో ఇద్దరు దళితుల కుటుంబాలకు చెందిన యువకులు అనుమాన స్థితిలో మృతి చెందడం పలు అనుమానాలు దారితీస్తుందని జంట మరణాలు వెనక పలు కొనాలో అనుమానాలు వస్తున్నాయని వాటిని వెంటనే పోలీసులు యువకుల మరణం వెనకాల దాగి ఉన్న రహస్యం పూర్తిస్థాయిలో బయటికి లాగాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత సోట్టా నరేంద్ర బాబు పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఆది జాంబవ అరుంధతి అన్నదాన సత్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి అధ్యక్ష వహించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మరియు కడప జిల్లా గుండాల ఈశ్వరయ్య మాదిగ వహించారు.

ఈ సందర్భంగా జాతీయ నేత సోట్టా నరేంద్ర బాబు మాట్లాడుతూ గత రెండు రోజులుగా బ్రహ్మంగారిమఠంలో పర్యటించి యువకుల మరణాల పైన విచారణ కుటుంబ సభ్యులతో వేరువేరుగా విచారణ చేపట్టడం జరిగిందని హత్య వెనకాల పలు అనుమానాలు ఉన్నాయన్నారు ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని కేసు దర్యాప్తును చేస్తున్నామని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలుపుతున్నారని మేము దర్యాప్తును ఇంకా వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు యువకులు మరణాల సంఘటన స్థలాన్ని తెలుగు గంగ కాలవలో పరిశీలన చేయడం జరిగిందని కాలవలో చిన్న పిల్లలు కూడా దిగి నడుచుకుంటూ రావచ్చని భావిస్తున్నామన్నారు ముమ్మాటికి అది హత్యానని భావిస్తున్నామని! ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు ఈరోజు కడప జిల్లా ఎస్పీ షేల్కేనచికేత్ విశ్వనాథ్ దృష్టికి విషయం తీసుకెళ్లడం జరిగిందని త్వరలో కేసును దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడే విధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు అదేవిధంగా ఈ ప్రాంత ఉన్న రాజకీయ నాయకులు కనీసం ఇప్పటి మృతి చెందిన యువకుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు పాపాన పోలేదని దళితులు అంటే ప్రజాప్రతినిధులకు అంత చీపాన్ని అన్నారు ప్రభుత్వం వెంటనే మృతి చెందిన యువకుల కుటుంబాలకు ఒక ఒక కుటుంబానికి 50 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల నుండి నియోజకవర్గస్థాయి మండల స్థాయి నుండి గ్రామస్థాయికి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కెయన్ రాజా మాదిగ నాయకులు మనికింద వెంకటేష్ మాదిగ మాతయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ మాదిగ చలపతి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎర్రంపల్లె జ్ఞానేశ్వరరావు ఎంఈఎఫ్ అధ్యక్షులు కొడవటిగంటి గురవయ్య సగిలి సుభాష్ మృతుల కుటుంబ సభ్యులు ఏదో గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## 3 వంతెనల వద్ద రైల్వే డ్రెయిన్ పనులు త్వరగా ప్రారంభించాలి

○ **నగర కమీషనర్ ఆదేశం**



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 3 వంతెనల వద్ద వర్షాకాలం నీరు నిలవకుండా ఉండేందుకు ప్రణాళికాబద్ధమైన చర్యల్లో భాగంగా రైల్వే శాఖ డ్రైన్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, అందుకు సదరు ప్రాంతంలోని ఆక్రమణల తొలగింపుకు జిఎంసి చర్యలు తీసుకుంటుందని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో రైల్వే ఇంజినీరింగ్, జిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 3 వంతెనల వద్ద ప్రతి వర్షాకాలం నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకు పరిష్కార మార్గంగా రైల్వే శాఖ సదరు ప్రాంతంలో అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. డ్రైన్ నిర్మాణ మార్గంలో సుమారు 124 ఆక్రమణలు గుర్తించి, వారిలో 91 మందికి కొర్నేపాడు లే అవుట్ లో ప్రత్యామ్నాయ స్థలాలు కూడా కేటాయించడం జరిగిందన్నారు. వారికి స్థలాలు చూపి, అక్కడికి వెళ్లేలా జిఎంసి పట్టణ ప్రణాళిక, ఉపా సెల్ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. కనుక రైల్వే అధికారులు డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపీ రెహ్మాన్, రైల్వే గతిశక్తి సీనియర్ సెక్షన్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు, ఏఈ సతీష్ కుమార్, జేఈ మహ్మద్ అలీ పాల్గొన్నారు.

## స్వయం ఎన్‌పీటీఈఎల్ ర్యాంకింగ్స్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి "ఏప గ్రేడ్"




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ( జర్నలిస్ట్ ఫైల్):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన జాతీయస్థాయి స్వయం ఎన్‌పీటీఈఎల్ ర్యాంకింగ్స్‌లో ప్రతిష్ఠాత్మకమైన "ఏఏ గ్రేడ్" లభించిందని యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం ఎన్‌పీటీఈఎల్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో 29వ ర్యాంక్ సాధించి "ఏఏ గ్రేడ్"ను సొంతం చేసుకుందన్నారు.

ఎన్‌పీటీఈఎల్ నిర్వహించిన వివిధ ఆన్‌లైన్ కోర్సులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొత్తం 4,881 కోర్సు సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. వీటిలో 145 గోల్డ్ సర్టిఫికెట్లు, 424 సిల్వర్ సర్టిఫికెట్లు, 2,136 ఎలైట్ సర్టిఫికెట్లు, 2,176 సాధారణ ఉత్తీర్ణత సర్టిఫికెట్లు ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా యూనివర్సిటీకి 61 ఎన్‌పీటీఈఎల్ స్టార్స్ సర్టిఫికెట్లు లభించడంతో పాటు, 106 మంది విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారని వెల్లడించారు.

2025 సంవత్సరంలో ఎన్‌పీటీఈఎల్ జూలై నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన వివిధ కోర్సుల్లో విద్యార్థులు చూపిన ఉత్తమ ప్రతిభకు గానూ విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఈ ప్రతిష్ఠాత్మక "ఏఏ గ్రేడ్" దక్కిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వరుసగా తొమ్మిదవ సారి జాతీయ స్థాయిలో టాప్--100లో స్థానం సంపాదించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శనం, యాజమాన్యం ప్రోత్సాహం వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను పరిశోధన, ఆవిష్కరణలు, ఆన్‌లైన్ లెర్నింగ్ వైపు మరింత ప్రోత్సహిస్తామని తెలిపారు.

"ఏఏ గ్రేడ్" సాధించడానికి కృషి చేసిన టీం సభ్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

## గుడివాడకు ఎన్నారై డాక్టర్ యలవర్తి రంగనాయకి సేవలు శ్లాఘనీయం




○ **సర్పంచ్ యడ్లపాటి రాకేష్**

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**గ్రామంలోగడచిన బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటూ తల్లిదండ్రులు నేర్పిన విలువలతొ, క్రమశిక్షణతొ,తమ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకున్న ఎన్నారై డాక్టర్ యలవర్తి రంగనాయకి తమ విలువైన సేవలను గ్రామాభివృద్ధికి అందజేశారు. ఈక్రమంలొ 25లక్షలు వితరణతొ నూతనంగా రూపొందించిన సామాజిక భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఆహ్లాద భరిత వాతావరణంలొ కొనసాగింది.

మండలంలోని గుడివాడ గ్రామంలొ ఎన్నారై డాక్టర్ యలవర్తి రంగనాయకి తండ్రి మాజీసర్పంచ్, గ్రామసమితి మాజీ సభ్యులుమేడూరి బసవపున్నయ్య సత్యవతమ్మ దంపతుల పేరిట, 25లక్షల వితరణతొ, గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్ పర్యవేక్షణలొ నిర్మించిన సామాజిక భవనాన్ని, దాతలు డాక్టర్ యలవర్తి రంగనాయకి దంపతులు, వేదమంత్రాల నడుమ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్నారై డాక్టర్ యలవర్తి రంగనాయకి మాట్లాడుతు అమ్మా నాన్నల పెంపకంలొ నేర్చుకున్న విలువలు, వారి విలువైన దీవెనలతొ డాక్టర్ గా జీవితాన్ని ప్రారంబిచానని, గ్రామంలొ కుటుంబ సభ్యుల మధ్యన ఉన్న ఐక్యత, వంటి అంశాలను ప్రస్తావించారు. నాటి జ్ఞాపకాలను గ్రామస్తులతొ పంచుకున్నారు. గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్ మాట్లాడుతు సామాజిక భవనం నిర్మాణ అంశంలొ తోడ్పడిన పరిస్థితులను వివరిస్తు, గ్రామంలొ డాక్టర్ రంగనాయకి కుటుంబం ద్వారా అందించిన సామాజిక సేవలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నారై దంపతులను సత్కరించారు. తొలుత గ్రామస్తులు దాతలకు మేళతాళములతొ, ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలొ ఈటివి రూపకల్పన బాధ్యులు యార్లగడ్డ శైలజ, విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రావెల బసవపున్నమ్మ, బి. విజయలక్ష్మి, అవంతి విద్యాసంస్థల చైర్మన్ మేడూరి మోహనరావు,వివిఐటి డైరెక్టర్ రావెల నవీన్ తదితరులు పాల్గొనగా, గ్రామసర్పంచ్ యడ్లపాటి రాకేష్ కావూరి చంద్రమోహన్, మాతంగిరత్నం, జి. నవీన్, బొద్దులూరి శివకృష్ణ లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఎర్రగుంట్ల నుంచి పాదయాత్రగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం చేరుకున్న భక్తులు



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం ఎర్రగుంట్ల గ్రామం నుంచి ఈనెల 6 తేదీ నుంచి పాదయాత్రగా 60 మంది బయలుదేరి 12వ తేదీ బ్రహ్మంగారిమఠం చేరుకొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు. వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మఠాధిపతులు పూజ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామివారిని దర్శించుకున్నారు అత్యంత భక్తి భావంతో వారిని సన్మానించారు. అనంతరం రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ఎస్ఆర్ఎం వర్సిటీలో బిజినెస్ ఫెస్ట్ 'అమేయ'



అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ) : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'ఆమేయ'-26 పేరిట బుధవారం ప్రారంభమైన బిజినెస్ ఫెస్ట్ గురువారం సాయంత్రం ముగిసింది. వర్సిటీలోని పారీ స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు ఏటా ఈ తరహా బిజినెస్ ఫెస్ట్ ను నిర్వహిస్తుంటారు. మేనేజ్మెంట్ కోర్సులు చదివే విద్యార్థుల్లో సృజనాత్మక వ్యాపార ధృక్పథాలను అలవర్చాలన్న ఆలోచనతో అమేయ పేరిట బిజినెస్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నారు.
బుధవారం ఉదయం వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ ఈ ఫెస్ట్ ను లాంఛనంగా ప్రారంభించారు. వివిధ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొన్న బిజినెస్ ఫెస్ట్ సరికొత్త అంకుర సంస్థల స్థాపనకు శ్రీకారం చుట్టింది. వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన మేనేజ్మెంట్ విద్యార్థులు 29 జట్లుగా ఏర్పడి నూతన వ్యాపార సంస్థల ఏర్పాటుకు ఆలోచనలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ బిజెనెస్ స్టాల్ల ను పరిశీలించిన నిర్వాహకులు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ పల్లవి, ధీరజ్ లు విన్నర్ టైటిల్ ను దక్కించుకోగా, మానస్, ధనేష్కుమార్లు రన్నర్స్ గా నిలిచారు. ది బెస్ట్ మేనేజర్ టైటిల్ ను లయోలా కాలేజీ విజయవాడ విద్యార్థి శశాంక్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమాన్ని పారి స్కూల్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్ వీ రమణరావు పర్యవేక్షించారు. ప్రారంభ కార్యక్రమంలో కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా, ప్రొఫెసర్ కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఏపీ జేఏసీ నిరసన




○ జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజన విరామంలో ఆందోళన

కర్నూలు(జర్నలిస్ట్ ఫైల్): జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్యలు, కేంద్ర కార్మిక సంఘాలు తదితర వేదికలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఏపీ జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఛైర్మన్ జవహర్లాల్ అధ్యక్షత వహించారు.
ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జేఏసీ రాష్ట్ర సహ అధ్యక్షులు జి. హృదయ రాజు మాట్లాడుతూ ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలను కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. అప్రజాస్వామికంగా రూపొందించిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కేంద్రం-రాష్ట్రంలో తక్షణమే వేతన సవరణలు అమలు చేయాలని కోరారు.
అలాగే పింఛన్ నియంత్రణ చట్టాన్ని రద్దు చేసి, అందులోని అన్ని కొత్త పింఛన్ విధానాలను పూర్తిగా తొలగించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనం, కనీస పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ పొందుతున్న వారికి అదనపు క్వాంటమ్ పింఛన్ ప్రకటించాలని, ప్రజా రంగ సంస్థలు, సహకార సంఘాల ఉద్యోగులు, చతుర్థ శ్రేణి సిబ్బందికి పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు.
మెమో నంబర్ 57 అమలు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు చేపట్టాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

## 56 మంది ప్రభుత్వ వైద్యుల తొలగింపుకు షోకాజ్ నోటీసులు



అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ) :ప్రభుత్వ వైద్యులకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. వైద్యారోగ్యశాఖ అనుమతి లేకుండా ఏళ్ల తరబడి విధులకు గైర్హాజరు అవుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. విధుల్లో నుంచి తొలగించాలని వైద్యారోగ్యశాఖ నిర్ణయించింది. చివరి అవకాశంగా 56 మందికి షోకాజు నోటీసులు జారీ చేసింది. ఈనెల 12లోగా డీఎంఈ ఎదుట హాజరై.. విధులకు గైర్హాజరు అవ్వడానికి గల కారణాలను లిఖితపూర్వకంగా వివరించాలని, లేదంటే తొలగిస్తామని డీఎంఈ రఘునందన్ నోటీసుల్లో పేర్కొన్నారు. షోకాజు నోటీసులు అందుకున్న వారిలో 9మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 45 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు.

## ద్వాదశ జోతిర్లింగముల దివ్య దర్శనం



వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఇసుక వాగు బజార్ నందు ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరయ్య విద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగముల దివ్యదర్శనము మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు లో ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బ్రహ్మకుమారీలు అందించే ఆధ్యాత్మిక సందేశం సమాజంలో శాంతిని, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఈ సందర్భంగా వారు కొనియాడారు.
పట్టణ వీధుల్లో నిర్వహించిన భారీ ఆధ్యాత్మిక ర్యాలీలో పాల్గొన్నారు. శివ నామస్మరణతో మార్మోగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో భక్తులు, బ్రహ్మకుమారీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రంగస్థలంపై నవవసంతం...విశ్వవేదికపై తెలుగు నాటక వైభవం





అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ) : సరిహద్దులు చెరిపేసి, ఖండంతరాలు దాటిన నాటక ఖ్యాతి గుంటూరు గడ్డపై నూతన చరిత్రను లిఖించింది. దశాబ్దాలుగా ఉత్తరాదికే పరిమితమైన జాతీయ నాటకోత్సవాలను ఆంధ్రుల చెంతకు చేర్చి, తెలుగు నాటకరంగానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టిన ఈ వేడుకలు ఒక సామాజిక విప్లవంలా సాగాయి. మరుగున పడుతున్న కళలకు ప్రాణవాయువును అందిస్తూ, తెలుగు రంగస్థలం విశ్వవ్యాప్తం కావడానికి ఈ మహోత్సవం ఒక గట్టి పునాది వేసింది.

**దక్షిణాదికి అందిన అరుదైన గౌరవం**

గత 24 ఏళ్లుగా ఢిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నిర్వహించే 'భారత్ రంగ్ మహోత్సవ్' కేవలం దేశ రాజధాని చుట్టుపక్కల ప్రాంతాలకే పరిమితమైంది. దక్షిణ భారతదేశానికి, ముఖ్యంగా నవ్యాంధ్ర రాజధానిలోని అమరావతి ప్రాంతంలోఈ అంతర్జాతీయ వేదికను తీసుకువచ్చిన ఘనత వేదిక (తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం) అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబుకే దక్కుతుంది. గత ఆరు నెలలుగా ఆయన సాగించిన అచంచలమైన కృషి, ఎన్నో వ్యయప్రయాసల ఫలితంగానే నేడు గుంటూరు గడ్డపై అంతర్జాతీయ కళాకారుల పాదముద్రలు పడ్డాయి. ఇప్పటివరకు జరిగిన ఉత్సవాల్లో ఇవే అత్యంత భారీస్థాయిలో, అత్యంత క్రమశిక్షణతో నిర్వహించినవని స్వయంగా ఎన్ఎస్డీ ప్రతినిధులే కితాబు ఇవ్వడం తెలుగు వారందరికీ గర్వకారణం.

**భాషా భేదాలు చెరిపేసిన రసహృదయం**

రష్యా, పోలాండ్ వంటి దేశాల నుంచి.. మణిపూర్, కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి వచ్చిన వైవిధ్యభరితమైన నాటకాలు పంచభూతాల సాక్షిగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. భాష తెలియకపోయినా, భావ వ్యక్తీకరణతో హృదయాలను తాకవచ్చని ఈ ఐదు రోజుల ప్రదర్శనలు నిరూపించారు. కేవలం వినోదం మాత్రమే కాక, సామాజిక స్పృహను రగిలించి, సమాజానికి దర్పణం పట్టే నాటక కళ.. ఓటీటీలు, సినిమాల హోరులోనూ తన అస్తిత్వాన్ని ఎలా నిలబెట్టుకోగలదో ఇక్కడ రుజువైంది.

**విశ్వవ్యాప్త దిశగా తెలుగు నాటకం**

ఈ ఉత్సవాల ప్రభావం కేవలం ప్రదర్శనలతోనే ముగిసిపోలేదు. తెలుగు నాటక రచయితలు, కళాకారులు, సాంకేతిక నిపుణుల ఆలోచనా ధోరణిని ఇది అంతర్జాతీయ స్థాయికి మళ్లించింది. మన నాటకాలు కూడా ప్రపంచ వేదికలపై ప్రదర్శితమయ్యేలా తమ పరిధిని విస్తృతం చేసుకోవాలనే ఆకాంక్ష కళాకారులలో చిగురించింది. తెలుగు నాటక రంగానికి జీవం పోస్తున్న 60 మంది కళాపరిషత్ నిర్వాహకులను గౌరవించుకోవడం, వెయ్యి మందికి పైగా చిన్నారులు గజ్జె కట్టడం భవిష్యత్తుపై ఆశలను రేకెత్తిస్తోంది.

**ఎన్ఎస్డీ చాప్టర్ అక్షరాలా ఒక కల సాకారం**

ఈ మహోత్సవాల వెనుక ఉన్న అసలు లక్ష్యం అమరావతిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగాన్ని ఏర్పాటు చేయడం. సురేష్‌బాబు సంకల్పానికి ప్రభుత్వం నుంచి కూడా సానుకూలత లభించడం శుభపరిణామం. ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, జీవీ ఆంజనేయులు, గల్లా మాధవి, మొహమ్మద్ నశీర్ అహమ్మద్ మద్దతు ఇస్తామని వేదిక ద్వారా వెల్లడించడంతో పాటు స్థల కేటాయింపుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రకటించడం విశేషం. తెలుగు అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ వంటి వారు దీని ఆవశ్యకతను వివరించడం, ఇందుకు ప్రజాప్రతినిధులు, కళారంగ ప్రముఖులతో కమిటీని సిద్ధం చేయాలని సురేష్‌బాబును ప్రేక్షకుల సాక్షిగా సూచించడం జరిగింది.

**ప్రపంచ యవనికపై ప్రజ్వరిల్లనున్న తెలుగు నాటక రంగం**

ఈ కేంద్రం గనుక ఏర్పాటు అయితే, తెలుగు యువతకు నాటక విద్యలో పాటు తెలుగు నాటకరంగం పరిధి అనంతంగా వికసించనుంది. ఇప్పటికే ఎన్ఎస్డీ నాటక విద్య మూడేళ్ల కోర్సు రాష్ట్రంలో అందుబాటులోకి తెచ్చేందుకు అనుమతిని సైతం ఇవ్వడం గమనార్హం. ఇది తెలుగు రంగస్థల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. అంపశయ్యపై ఉన్న నాటక కళకు ఈ ఐదు రోజుల పండుగ 'పునర్వైభవాన్ని' ప్రసాదించింది. కళామతల్లి ఆనందబాష్పాలు రాల్చేలా జరిగిన ఈ ఉత్సవాలు, తెలుగు నాటకం ఆధునిక సాంకేతికతను జోడించుకుని ప్రపంచంతో పోటీ పడేందుకు దారి చూపాయి. ఈ జైత్రయాత్ర కేవలం ముగింపు కాదు.. తెలుగు నాటక రంగం ప్రపంచ యవనికపై అగ్రస్థానానికి చేరుకోవడానికి పడిన మొదటి అడుగు.

# ప్రభుత్వ సంకల్పానికి ప్రతిబింబం గవర్నర్ ప్రసంగం

○ విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్ర ప్రగతి
○ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ కు నిదర్శనం గవర్నర్ స్పీచ్
○ అసెంబ్లీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంకల్పానికి ప్రతిబింబంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం అసెంబ్లీలో రాష్ట్ర గవర్నర్ ప్రసంగంపై ఎమ్మెల్యే నసీర్ ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసం నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకుంటున్న నిర్ణయాలు, పరిస్థితులు తెలియజేసేలా గవర్నర్ ప్రసంగం సాగిందని ఎమ్మెల్యే నసీర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గాడితప్పిన పాలన, దిగజారిన పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనవైపు అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో భారతదేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా మారిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి తెలియజేసేలా ప్రతి అంశంపై శ్వేతపత్రాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. జీరో పావర్టీ అనేది కేవలం నినాదం కాకుండా ఆచరణలో చేసిన చూపుతున్నామని చెప్పారు. దీని కోసం సంక్షేమంతోపాటు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నారని తెలిపారు. 1995లో విజన్ -2020 నినాదంతో అద్భుత ఫలితాలు సాధించారన్నారు. అప్పట్లో జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో ఉన్న భారతీయులను సైతం మాతృభూమి వైపు తిరిగేలా చేశారని, ఇప్పుడు పీ4 కార్యక్రమం ప్రతి కుటుంబాన్నీ ఆర్థికంగా బలోపేతం చేయనున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంతో ఉన్నతంగా మార్చారని, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాల మదింపు చేపట్టారని, ఇదొక రికార్డని స్పష్టం చేశారు. మధ్యాహ్నభోజన పథకం, విద్యా కిట్ల పంపిణీ వంటి కార్యక్రమాలకు మహానుభావుల పేర్లు పెట్టిన మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన కోసం పారిశ్రామిక ప్రగతికి కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యతోపాటు వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తూ, వైద్యులను నియమిస్తూ, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దరి చేస్తోందని తెలిపారు. క్యాన్సర్ లాంటి మహమ్మారిని ఎదుర్కొని ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తున్నారు. గతంలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వంలో ఈగల్ టీమ్ ద్వారా గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. గుంతలమయంగా మారిన రోడ్లను వేల కోట్ల రూపాయలతో అద్దంలా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ కానుందని స్పష్టం చేశారు. వీటన్నింటినీ ప్రతిబింబించేలా సాగిన గవర్నర్ ప్రసంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వెల్లడించారు.

# హైందవ ధర్మ వ్యతిరేకి భూమన కరుణాకర్ రెడ్డి

○ దేవాలయాల పరిరక్షణ, సంప్రదాయాల పరిరక్షణ లో బీజేపీ రాజీపడదు
○ బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ



విజయవాడ:(జర్నలిస్ట్ ఫైల్): వైఎస్సార్సీపీ పాలనలో తిరుమల పరిపాలనపై వచ్చిన అనేక ఆరోపణలకు సమాధానం చెప్పలేక ఇప్పుడు అసత్య ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ విమర్శించారు. భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిజాలను దాచిపెట్టే రాజకీయ నాటకం తప్ప మరేమీ కాదన్నారు.
తిరుమల లడ్డూ వంటి పవిత్ర అంశాన్ని కూడా రాజకీయంగా వాడుకోవడం వైఎస్సార్సీపీ నేతల అసలు స్వభావాన్ని బయటపెడుతోందని పేర్కొన్నారు. సిట్ నివేదికను తమకు అనుకూలంగా వక్రీకరించి ప్రజలను మోసం చేయడమే వారి లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వంపై, చంద్రబాబు నాయుడుపై ఆరోపణలు చేయడం ద్వారా తమ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.
హిందూ ధార్మిక వ్యవస్థపై గౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్సార్సీపీకి లేదని జయప్రకాష్ నారాయణ అన్నారు. వారి పాలనలోనే అనేక వివాదాలు చోటుచేసుకున్నాయని, భక్తుల విశ్వాసాన్ని రాజకీయాల కోసం వాడుకునే ప్రయత్నాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. దేవాలయాల పరిరక్షణ, సంప్రదాయాల గౌరవం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.
భూమన కరుణాకర్ రెడ్డి పెద్ద జీయర్ స్వామిపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, అత్యంత అనుచితమని మండిపడ్డారు. బీఆర్ నాయుడు, ముద్దాడ రవిచంద్ర ఒత్తిడితో జీయర్ స్వామి లేఖ రాశారని చెప్పడం తప్పుడు ఆరోపణ అని అన్నారు. జీయర్ వ్యవస్థను అవమానించడం ద్వారా హిందూ భక్తులను కూడా అవమానించినట్టేనని పేర్కొన్నారు.
స్వాములు పైరవీలు చేస్తారన్న వ్యాఖ్యలు వారి మనస్తత్వాన్ని వెల్లడిస్తున్నాయని జయప్రకాష్ నారాయణ వ్యాఖ్యానించారు. పచ్చకామెర్లు వచ్చినవానికి లోకమంతా పచ్చగా కనిపించినట్టుగా, రాజకీయ దృష్టి కూడా అలాగే ఉందన్నారు. హిందూ సమాజాన్ని ఉద్ధరించడానికి, ధర్మాన్ని కాపాడడానికి స్వాములు నిలుస్తారని చెప్పారు.
అంతర్వేది రథం ఘటనలో హిందువులపై కేసులు పెట్టి జైలుపాలు చేసినప్పుడు కరుణాకర్ రెడ్డి నోరు ఎందుకు మెదపలేదని సూటిగా ప్రశ్నించారు. మతం, కులాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం వైఎస్సార్సీపీకి కొత్త కాదని విమర్శించారు.
రాష్ట్ర ప్రజలు, భక్తులు బాధలో ఉన్న సమయంలో కూడా స్వాములు, జీయర్ వ్యవస్థను అవమానించే విధంగా మాట్లాడటం వారి అసలు ఉద్దేశాలను బయటపెడుతోందన్నారు. పెద్ద జీయర్ స్వామిపై, ఇతర స్వాములపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లడ్డూ అంశంపై జరుగుతున్న విచారణకు సహకరించి, ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు మానుకోవాలని ఘాటుగా హెచ్చరించారు.

## ఈ నెల 14న ఎస్ఆర్ఎం వర్సిటీ స్నాతకోత్సవం



○ ముఖ్య అతిథిగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్
○ డీఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్‌కు గౌరవ డాక్టరేట్

ఆమరావతి(జర్నలిస్ట్ ఫైల్ ) :ఏపీ ఎసీఆర్ ఎం యూనివర్సిటీ ప్రత్యేక స్నాతకోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 14న శని వారం మధ్యాహ్నం 2 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వర్సిటీ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేసింది. కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి ఆర్జున్ రామ్ మేగ్వాల్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. స్నాతకోత్సవానికి గౌరవ అతిథిగా డీఆర్ డీ వో ఛైర్మన్ డాక్టర్ ఎస్వీ కామత్ విచ్చేయమన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం డీఆర్ డీవో చైర్మన్ డాక్టర్ కామత్ కు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయనుంది. కార్యక్రమంలో భాగంగా ఏడుగురు రీసెర్చ్ స్కాలర్లకు పీహెచ్ డిగ్రీలు ప్రధానం చేయనున్నారు. ఈ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని సీఎల్ లహరి, అంచా వినోద్ కుమార్, అలా సురేశ్, మహ్మద్ సాయిద్(మేనేజ్మెంట్), ఎం. భార్గవి, అసఫ్ ఇక్బాల్, మరియు యలమంచిలి నందిని (సీఎస్ఈ)లకు పీహెచ్ డీ డిగ్రీలు ప్రధానం చేయనున్నారు. యూనివర్సిటీ ఉప కులపతి సతీష్ కుమార్ యూనివర్సిటీ ప్రగతి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారు. ఈ ప్రత్యేక స్నాతకోత్సవంలో యూనివర్శిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీ ఆర్ పారి వేందర్, ప్రొ ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్, ఉప కులపతి ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్లు పాల్గొంటున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్న కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.

## స్వామి దయానంద సరస్వతి ఆలోచనలు నేటికీ మార్గదర్శకాలు



○ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్): అజ్ఞానం, మూఢనమ్మకాలపై పోరాడి సమాజాన్ని జాగృతం చేసిన మహనీయుడు స్వామి దయానంద సరస్వతి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కొనియాడారు. స్వధర్మం, స్వాభిమానం, జాతీయ చైతన్యాన్ని ప్రేరేపించిన ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. స్వామి దయానంద సరస్వతి జయంతి సందర్భంగా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ, దేశంలో ఆర్యసమాజ స్థాపన ద్వారా సామాజిక సంస్కరణలకు దిశానిర్దేశం చేసిన గొప్ప ఆలోచనావేత్తగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ప్రజల్లో విజ్ఞానదీపం వెలిగించి, తర్కబద్ధమైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. భారతీయ సమాజంలో చైతన్యాన్ని రగిలించి, జాతీయత భావాన్ని పెంపొందించడంలో స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, సమాజాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని పివిఎన్ మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా స్వామి దయానంద సరస్వతి జయంతి నాడు ఆయనకు పాదాభివందనాలు అర్పిస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోడీ హయంలో కార్మికుల భద్రత,సంక్షేమానికి ప్రాధాన్యం

○ బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు
○ కేంద్ర బడ్జెట్‌పై కార్మికులకు బీజేపీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు






గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్): భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై కార్మికులకు అవగాహన కల్పించే సదస్సు బ్రాడీపేటలోని గురవయ్య హైస్కూల్ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చైల్డ్ లేబర్ కమిషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. అస్వచ్ఛ పరిసరాల వల్ల ప్రజలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, అందుకే ప్రతి పేద కార్మిక కుటుంబానికి మరుగుదొడ్లు ఏర్పాటు చేసి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.
జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కార్మికుడికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా జనధన్ ఖాతాలు తెరిపించడంతో పాటు, ఆటో కార్మికులు కార్డు తీసుకుంటే రెండు లక్షల రూపాయల వరకు బీమా కల్పించే పథకాన్ని అమలు చేశారని వివరించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో డెలివరీ కార్మికులకూ జీవిత భద్రత కల్పించే ఏర్పాట్లు చేశామని చెప్పారు.
మౌలిక వసతుల అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో పన్నెండు లక్షల యాభై వేల కోట్ల రూపాయలు కేటాయించామని, ప్రతి ఒక్కరి చేతికి పని కల్పించి కుటుంబ ఆదాయం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.
కెవి సుబ్బారావు మాట్లాడుతూ, ఆటో కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం మరింత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మజ్దూర్ మోర్చా మాజీ అధ్యక్షులు ప్రసాద్, సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, నేరెళ్ల మాధవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నడ్డి నాగమల్లేశ్వరి, కార్యదర్శి హరి పావని, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు తోకల నాగరాజు, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కుమార్ గౌడ్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, రాష్ట్ర పబ్లిసిటీ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ధారా అంబేద్కర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కుర్ర శీను, మహిళా మోర్చా అధ్యక్షులు డాక్టర్ రాధా మాధవి, ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సాధు రామకృష్ణ, మంత్రి సుగుణ, కార్యదర్శి నారాయణరెడ్డి, కోశాధికారి రమణ, రావూరి లక్ష్మీనారాయణ శాస్త్రి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు తురకా రామారావు తదితరులు పాల్గొన్నారు.
రిక్షా కార్మికులు, పెయింట్ వర్కర్లు, కార్పెంటర్లు, మండల అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467